1
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం 4 మార్చి 2023

మగ్గం వర్క్ శిక్షణ పరిశీలన



నవతెలంగాణ-కల్హేర్

సేర్ప్ ఆధ్వర్యంలో కల్హేర్ మండల కేంద్రంలోని మహిళా సమైక్య స్త్రీ శక్తి భవనంలో కొనసాగుతున్న స్వయం సహాయక సంఘాల మహిళలకు మగ్గం వర్క్. కుట్టుపై శిక్షణను కల్హేర్ ఎంపీపీ గుర్రపు సుశీల అంజయ్య తనయుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జలంధర్ సందర్శించారు. ఆయన శుక్రవారం మండల కేంద్రమైన కల్హేర్‌లోని మహిళా సమైక్య స్త్రీ శక్తి భవనంలో సర్ప్ నాబార్డ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మహిళలకు మగ్గం వర్క్ కుట్టు మిషన్ శిక్షణను సందర్శించారు. అనంతరం మగ్గం వర్క్ చేసిన అల్లికలను ఆయన పరిశీలించారు. అనంతరం మండలంలో మహిళా సంఘాలు ఎక్కువ ఉన్నందున మరో బ్యాచ్ ని ఏర్పాటు చేసి మెరుగైన శిక్షణ అందించాలని ప్రారంభించాలని ప్రాజెక్ట్ మేనేజర్ గోపీనాథ్ రెడ్డినీ కోరారు. శిక్షణ పూర్తయిన అనంతరం సర్టిఫికెట్ను సైతం అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏపీఎం సాయిలు.ట్రైనర్ శ్వేత లు. బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆలుగడ్డ రైతులు గిట్టుబాటు ధర కల్పించాలి: వై.నరోత్తం



నవతెలంగాణ-జహీరాబాద్

నష్టాల్లో ఉన్న ఆలుగడ్డ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేని టీపీసీసీ నాయకులు వై నరోత్తం అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలో ఆలుగడ్డ పొలాలను పరిశీలించారు. నియోజకవర్గంలో సుమారు 2500 ఎకరాలలో ఆలుగడ్డ పంట సాగు చేశారని, రూ. 10 కోట్ల నుంచి రూ.12 కోట్లు ఆలుగడ్డ రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ఆలుగడ్డ పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పి.నాగిశెట్టి,పి.జి. ఈశ్వర్, మహ్మద్ యూసుఫ్,నబి పటేల్,బి.మోహన్ రెడ్డి,సునీల్,విఠల్,తదితరులు ఉన్నారు.

6న చలో లేబర్ కమిషనర్ కార్యాలయం

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె రాజయ్య



నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

కాజిపల్లిలో మహాధర్నకు సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు చేయాలని, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6న నిర్వహించనున్న చలో లేబర్ కమిషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నాయకులు చంద్రశేఖర్ వేణుగోపాల్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవ తెలంగాణ-వట్ పల్లి

వట్ పల్లి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ పత్రి కృష్ణవేణి అధ్యక్షతన శనివారం ఉదయం 11.30 గంటలకు రైతు వేదిక భవనంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జగదీశ్వర్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు జెడ్పిటిసి సభ్యులు. వాయిస్ సభ్యులు. ఎంపీటీసీలు. సర్పంచులు. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు తగు సమాచార నివేదికలతో సమావేశంలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య.

నవతెలంగాణ-మునిపల్లి



కుటుంబ కలహాలతో తీవ్ర మనస్థాపం చెందిన వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మునిపల్లి మండలం మగ్దుంపల్లి గ్రామ శివారులో శుక్రవారం జరిగింది. మునిపల్లి ఎస్ఐ చల్లా రాజశేఖర్ కథనం ప్రకారం... న్యాల్కల్ మండలం హద్నూర్ గ్రామానికి చెందిన కొరంపల్లి శ్రీశైలం ఒక కేసులో జైలుకు వెళ్లాడు. అప్పటినుండి భార్యాభర్తల మధ్య కలహాలు ఏర్పడటంతో ఆమె పుట్టింటి వద్ద ఉంటోంది. దీంతో లింగంపల్లి వద్ద శ్రీశైలం ఆటో నడుపుకుంటూ జీవిస్తున్నాడు. కుటుంబ కలహాల వల్ల మనస్థాపం చెంది శుక్రవారం మగ్దూంపల్లి శివారులో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. శ్రీశైలం భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ వివరించారు.

అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి



నవ తెలంగాణ -గజ్వేల్

అర్హులందరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, ప్రస్తుతం ప్రకటించిన జాబితాలో అనేక మంది నిరుపేదల పేర్లు లేవని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మరోసారి డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారుల జాబితాను మున్సిపల్, రెవెన్యూ అధికారులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ సమగ్రంగా సర్వే నిర్వహించకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. స్థలం ఉన్న వారికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వాలన్నారు. పట్టణంలో సమగ్రంగా సర్వే చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 8 సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం గజ్వేల్ పట్టణ ప్రజలకు మోసపూరిత ప్రకటన జారి చేస్తూ పేదలను అయోమయం చేస్తుందని మండిపడ్డారు. గజ్వేల్, ములుగు. వర్గల్, ములుగు, మర్కుక్, జగదేపూర్, కొండపాక తదితర మండలాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టి పేదలకు ఇవ్వకపోవడంతో పిచ్చి మొక్కలు బీటలు వారుతున్నాయని తెలిపారు. ఇండ్లు లేని పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వివాహ వేడుకలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి హన్మండ్లు కుమారుడి వివాహం శుక్రవారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఖేడ్ నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మెన్ రమావత్ రాంసింగ్, జెడ్పీటీసీ నర్సింహారెడ్డి, సర్పంచ్ కిష్టరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. బోధనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

మంటలార్పేదెలా!

- అరకొర సిబ్బంది.. హోంగార్డులు, ఆర్టీసీ డ్రైవర్లు
- అందుబాటులోలేని ఫైర్ స్టేషన్లు
- మెదక్, సిద్దిపేటలో 4, సంగారెడ్డిలో 6 ఫైర్ స్టేషన్లు
- కాలంతో సంబంధంలేకుండా ప్రమాదాలు
- పరిశ్రమల్లో వారానికో మూడు ప్రమాదాలు
- అదుపుతప్పకముందే మంటలార్పలేని పరిస్థితి



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అగ్గి అంటుకుందంటే ఎగసిపడే కీలలకు ప్రాణాలు, ఆస్తులు ఆహుతి కావాల్సిందే. కాలంతో సంబంధంలేకుండా అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. రసాయన, ఫార్మా, ఎలక్ట్రికల్ కంపెనీల్లో అగ్ని ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. ఇక ఎండల తీవ్రత పెరిగిదంటే అగ్నికి ఆజ్యం పోసినట్లే. ఇలాంటి పరిస్థితుల్లో అగ్ని కీలాలను ఆర్పేందుకు అవసరమైన సిబ్బందిలేరు. ఫైర్ ఇంజన్లు దూర ప్రాంతాల్లోంచి రావాలి. హోంగార్డులు, ఆర్టీసీ సిబ్బందితో ఫైర్ స్టేషన్లను నెట్టుకొస్తున్నారు. అవసరాలకు సరిపడా సిబ్బంది, ఫైర్‌స్టేషన్లు లేకపోవడంతో అగ్ని ప్రమాదాల వల్ల అపారమైన ఆస్తి, ప్రాణ నష్టం జరుగుతోంది. ఎండా కాలంలో అగ్ని ప్రమాదాల తీవ్రత అధికంగా ఉంటుంది. ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ ఇంజన్ రయ్యి... రయ్యిమంటూ వస్తే తప్ప ప్రమాదాల్ని నివారించడం సాధ్యం కాదు. ప్రస్తుతం సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో ఉన్న ఫైర్ స్టేషన్లు, సిబ్బంది జరుగుతున్న ప్రమాదాలకు తగినట్లుగా లేరు. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, మెదక్ జిల్లాలో పెద్ద శంకరంపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాలో పటాన్‌చెరు, సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్‌లో ఫైర్ స్టేషన్లు ఉన్నాయి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఒక ఫైర్ స్టేషన్ ఉండాలనే ఉద్దేశంతో మెదక్ జిల్లాలో నర్సాపూర్, సిద్దిపేట జిల్లాలో హుస్నాబాద్‌లో కూడా ఫైర్ స్టేషన్ మంజూరయ్యాయి. వీటిని ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయలేదు.

సిబ్బందిలేరు..

ఉమ్మడి మెదక్ జిల్లాలో 14 ఫైర్ స్టేషన్లున్నాయి. వీటిల్లో నర్సాపూర్, హుస్నాబాద్ ఇటీవలే మంజూరయ్యాయి. పూర్తి స్థాయిలో ఏర్పాటు కాలేదు. మిగతా 12 ఫైర్ స్టేషన్లలో కూడా సరిపడ సిబ్బందిలేరు. ప్రతి ఫైర్ స్టేషన్‌లో ముగ్గురు డ్రైవర్లు ఉండాలి. ప్రస్తుతం ఒకరు మాత్రమే ఉన్నారు. వాళ్లు కూడా హోంగార్డు, ఆర్టీసీ డ్రైవర్లను పెట్టుకుని ఫైర్ స్టేషన్లను నెట్టుకొస్తున్నారు. ప్రతి స్టేషన్‌లో ఒక అసిస్టెంట్ జిల్లా ఫైర్ అధికారితో పాటు స్టేషన్ ఫైర్ ఆఫీసర్, లీడింగ్ ఫైర్‌మెన్లు, ముగ్గురు డ్రైవర్లు, ఫైర్‌మెన్, స్వీపర్ ఉండాలి. సిద్దిపేట జిల్లాలో దుబ్బాక, గజ్వేల్ ఫైర్‌స్టేషన్లలో సిబ్బందిలేరు. వీటిల్లో మూడు డ్రైవర్ పోస్టులకు గాను ఒక్కరే పనిచేస్తున్నారు. మెదక్ జిల్లాలో నర్సాపూర్, రామయంపేటలో ఫైర్ స్టేషన్లు మంజూరీకే పరిమితమయ్యాయి. సంగారెడ్డి జిల్లాలోని ఆరు స్టేషన్లలోనూ డ్రైవర్లు ఒక్కరు చొప్పున్నే ఉన్నారు. 12 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మిగతా ఉద్యోగాలు కూడా భర్తీ కాలేదు. రాష్ట్రంలో ఇటీవల కొత్తగా మంజూరు చేసిన ఫైర్ స్టేషన్లగాను 383 పోష్టులు మంజూరయ్యాయి. ఇంత వరకు భర్తీ కాలేదు. సంగారెడ్డి జిల్లాలో పటాన్‌చెరు ప్రాంతంలో బొంతపల్లి, బొల్లారం, ఖాజుపల్లి, గడ్డపోతారం వంటి పారిశ్రామిక వాడల్లో రోజుకో అగ్ని ప్రమాదం జరుగుతోంది. వాటి వల్ల అపార ఆస్తి నష్టం రావడమే కాదు పదుల సంఖ్యలో ప్రాణాలు అగ్గికి ఆహుతి అవుతున్నాయి. పటాన్‌చెరు ఫైర్ ఇంజన్ గడ్డపోతారం, జిన్నారం, బొంతపల్లి, ఖాజుపల్లి, బొల్లారం పరిశ్రమల్లో జరిగే ప్రమాదాల మంటల్ని ఆర్పేందుకు వెళ్లాలంటే రోడ్లు బాగలేవు. 25 కిలో మీటర్లకు పైగా దూరం వెళ్లాల్సి వస్తుంది. అంతలోనే తీవ్రమైన నష్టమేర్పడుతుంది. జనవరి నెలలో ఐదు అగ్ని ప్రమాదాలు జరిగాయి. ఇందులో ఆరుగురు కార్మికులు మంటల్లో కాలి మరణించారు. ప్రతి ఫైర్ స్టేషన్‌లోనూ ఒక ఫైర్ ఇంజన్‌తో పాటు ఫైర్ బులెట్ ఉన్నాయి. నారాయణఖేడ్‌లో స్వంత భవనం లేక మార్కెట్‌లో నిర్వహిస్తున్నారు. నర్సాపూర్, రామాయణపేటలో పూర్తి స్థాయిలో స్టేషన్లు లేవు.

అపారమైన ఆస్తి, ప్రాణ నష్టం

అగ్ని ప్రమాదాల వల్ల అపారమైన ఆస్తి నష్టమే కాదు ప్రాణ నష్టమూ జరుగుతోంది. అగ్ని ప్రమాదాల సంఖ్య సంగారెడ్డి జిల్లాలోనే ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా పారిశ్రామిక వాడగా ఉన్న పటాన్‌చెరు ఫైర్ స్టేషన్ పరిధిలో అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. 2022లో పెద్ద, చిన్న ప్రమాదాలు కలిపి 95 జరిగాయి. ఇందులో రూ.8.35 కోట్ల ఆస్తి నష్టం జరిగింది. మంటల్లో చిక్కి 4 మృతి చెందారు. సంగారెడ్డి ఫైర్‌స్టేషన్ పరిధిలో 79 ప్రమాదాల్లో రూ.55 లక్షల ఆస్తి నష్టం కాగా 9 మంది మృతి చెందారు. సదాశివపేట పరిధిలో 32 ప్రమాదాల్లో రూ.27 లక్షల ఆస్తి నష్టమేర్పడగా ఒకరు చనిపోయారు. జహీరాబాద్ పరిధిలో 88 ప్రమాదాల్లో రూ.66 లక్షల ఆస్తి నష్టం, పదుల సంఖ్యలో మరణాలు జరిగాయి. ఆందోల్ పరిధిలో 58 ప్రమాదాల్లో రూ.24 లక్షల ఆస్తి నష్టం మేర్పడింది. నారాయణఖేడ్ పరిధిలో 39 ప్రమాదాలు జరిగాయి. మెదక్ జిల్లాలో గతేడాదిలో 70 వరకు అగ్ని ప్రమాదాలు జరిగాయి. సిద్దిపేట జిల్లాలో 50 ప్రమాదాల్లో రూ.70 లక్షల వరకు ఆస్తి నష్టమేర్పడింది. ఒకరు మరణించారు.

ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండడమే కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు. ఎండా కాలంలో అగ్ని ప్రమాదాల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. షార్ట్‌సర్క్యూట్, నిప్పు అంటుకోవడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి. పొడి చెత్త, గడ్డికి నిప్పు పెట్టేప్పుడు నీటిని అందుబాటులో ఉంచుకోవాలి. ఎలక్ట్రికల్ వైరింగ్‌ను చెక్‌చేసుకోవాలి. జిల్లాలో ఆరు ఫైర్ స్టేషన్లున్నాయి. ప్రమాదాల జరిగిన వెంటనే వెళ్లి మంటల్ని ఆర్పుతున్నాం. కోట్ల రూపాలయ ఆస్తి నష్టం జరగకుండా సేవ్ చేశాం. ప్రాణ నష్టం వాటిళ్లకుండా చూస్తున్నాం. సిబ్బంది కొరత ఉంది. నియామాకాలు జరుగుతున్నాయి. ఫైర్ ఇంజన్లకు నీటి సమస్య ఏమీలేదు. గ్రామాల్లో గడ్డి వాములు, పాకలు, పూరిగుడిసెలున్న చోట్ల నిప్పుతో జాగ్రతగా ఉండాలి. పరిశ్రమల్లో సేఫ్టీ మెథడ్స్ తీసుకోవాలి.

- వి.శ్రీనివాస్, జిల్లా ఫైర్ అధికారి సంగారెడ్డి

బండెడుచాకిరీ చేస్తున్నా వేతనాలు పెంచరా?

- సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం
- అంగన్వాడీల ధర్నాలో సీఐటీయూ నేతలు

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి

అంగన్వాడీలతో బండెడు చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వం కనీస వేతనాలు ఇవ్వడానికి మాత్రం సిద్ధపడట్లేదని, పెండింగ్ సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నానుద్దేశించి సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లిఖార్జున్, రాష్ట్ర కార్యదర్శి బి.మల్లేశం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు ప్రజలకు వివిద రకాల సేవలు చేస్తున్నారన్నారు. 26 రకాల పనులు చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల్ని పర్మినెంట్ చేయాలని ఎప్పటి నుంచో పోరాడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. చాలీచాలని గౌరవ వేతనాలిస్తూ అంగన్వాడీలను ప్రభుత్వం అవమానపరుస్తుందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాల్ని పెంచాలని డిమాండ్ చేశారు. ఏడేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యల్ని పట్టించుకోలేదన్నారు. ఇన్నాళ్లుగా ఓపిన పట్టిన తర్వాతనే మూడు రోజుల సమ్మె పోరాటానికి దిగాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీలందరూ రోడ్లెక్కి కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంగ, శశికళ మాట్లాడుతూ హక్కుల్ని సాధించుకునే వరకు పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వం అంగన్వాడీలపై పనిభారం మోపిందన్నారు. సీఎం కేసీఆర్ అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ వంటి సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ మూడు రోజుల సమ్మె పోరాటానికి దిగొచ్చి రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ సమస్యల్ని పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామన్నారు. సమస్యల పరిష్కారం కోసం దశల వారిగా పోరాటాలు చేయాల్సి వస్తుందన్నారు.



యువతకు ఉపాధి కల్పిస్తాం









రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం గజ్వేల్ పట్టణంలో మహతి ఆధ్వర్యంలో టీఎస్ ఐఐసి కింద భూములు కోల్పోయిన వారికి ప్లాంట్లకు సంబంధించిన పట్టా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిశ్రమలకు, మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టు నిర్వాసితులకు ముందుగా పరిశ్రమంలో ఉపాధి కల్పించేందుకు తగిన శిక్షణ ఇవ్వాలని జిల్లా ఉన్నంత అధికారులకు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. పరిశ్రమల కోసం ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన వారికి ముందు వరుసలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వ ఉద్దేశమని ఆయన చెప్పారు. రైతుల నుండి భూములు తీసుకున్నప్పుడు గజం 10 లక్షలు ఉండేదని పరిశ్రమలు వచ్చిన తర్వాత గజం 30 లక్షల వరకు ధర పలికే అవకాశం ఉంటుందని ఇచ్చిన ప్లాట్లను అమ్ముకోవద్దని మంత్రి సూచించారు. ప్రస్తుతం ములుగు వర్గల్ మండలాల్లో పరిశ్రమలు వస్తున్నాయని ఇందులో కోకోకోల, అమూల్ డైరీ, మస్కట్ డైరీలు నిర్మాణ దశలో ఉన్నాయని ఆయన చెప్పారు. పరిశ్రమల పనులు పూర్తయ్యలోపే అందులో ఉపాధి పొందే వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. ఇతర ప్రాంతాల వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించవద్దని స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించిన తర్వాతే ఇతరులకు కల్పిస్తామన్నారు. అంతేకాకుండా పెద్ద పెద్ద రైస్ మిల్లులు గజ్వేల్ ప్రాంతంలో రాబోతున్నాయని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందని రైతులను కడుపులో పెట్టుకొని చూసుకుంటుందని భూములు కోల్పోయినంత మాత్రాన రైతులను ఆర్థికంగా సామాజికంగా బలోపేతం కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రోత్సహిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంతి జీవన్ పాటిల్, మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజా శర్మ, ఎమ్మెల్సీలు డాక్టర్ యాదవ రెడ్డి, ఫారుక్ హుస్సేన్, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి, గజ్వేల్ ఆర్డిఓ విజయేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస శ్రీనివాస్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీర్, ఎంపీపీ అమరావతి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చెరుకు చంద్రమోహన్ రెడ్డి, నాయకులు బక్కి వెంకటయ్య, వర్గల్ ఎంపీపీ లతా రమేష్, జెడ్పిటిసి బాలమల్లు, ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ కృష్ణారెడ్డి. ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, మర్కుక్ మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు చందు, భాగ్య దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ చిల్డ్రన్ ఆస్పత్రిని సందర్శించిన మంత్రి

గజ్వేల్ పట్టణంలో రూ 38 కోట్లతో నిర్మాణం జరుగుతున్న చిల్డ్రన్ ఆసుపత్రి పనులను మంత్రి హరీష్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు. పనులు నాణ్యతగా శరవేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన మంత్రి

నవ తెలంగాణ-దౌల్తాబాద్ : దౌల్తాబాద్ మండలం ఇందూప్రియాల్ గ్రామంలో శుక్రవారం శ్రీరాముల వారి దేవాలయంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో గాంధీ విగ్రహ ఆవిష్కరణ చేసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ ఎస్సీ కాలనీలో కల్యాణ మండపం ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ సూరంపల్లి శ్యామల కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సభలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సుభాష్ రెడ్డి వ్యాపార పరంగా హైదరాబాద్ స్థిరపడ్డప్పటికీ ఉన్న ఊరి కోసం ఏదో ఒకటి చేయాలని తపన సుభాష్ అన్న మనసులో ఉండడం వల్లనే గ్రామానికి సీతారాములకు దేవాలయం ఆస్పత్రి దళిత బిడ్డలు శుభకార్యాలు చేసుకునేందుకు ఫంక్షన్ హాల్ను సొంత డబ్బులతో నిర్మించిన ఘనత ఆయనకే ఎంతో దక్కిందన్నారు. ఇలాంటి మహనీయులు నూటికి ఒక్కరు మాత్రమే పుడతారన్నారు. నేను ఉండే నివాసం వద్ద సుమారుగా మూడు గంటలు నిలబడి నాకోసం నిరీక్షించి ఆహ్వానించారన్నారు. గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం రెండు పడకల ఇండ్లను నిర్మించాలని ప్రభుత్వ సంకల్పం ఉన్నప్పటికీ గ్రామంలో ప్రభుత్వ భూమి లేకపోవడం మూలంగా తానే స్వయంగా భూమిని కొనుగోలు చేసి బాధిత కుటుంబాలకు 200 గజాల చొప్పున రిజిస్ట్రేషన్ చేసిన గొప్ప ఘనత సాధించారన్నారు. ప్రతి ఏటా ఏదో ఒక మంచి కార్యం చేస్తూ ప్రజల బాగోగులు చూసే సుభాష్ రెడ్డి సేవలు మరువరానివన్నారు. చాలామంది గోరంత ఖర్చు పెట్టి కొండంత ప్రచారం చేసే నేటి సమాజంలో గ్రామంలో నూతనంగా ప్రారంభించబడ్డ గాంధీ మాత్రం విగ్రహానికి శిలాఫలకం మీద తన పేరు పెట్టుకొన్న మహాయోధుడని చెప్పక తప్పదన్నారు. ప్రభుత్వం రైతులకు సాగునీరు, తాగడానికి మంచినీరు కల్యాణలక్ష్మి, రైతు బీమా, రైతుబంధు కేసీఆర్ కిట్టు లాంటి మొదల కార్యక్రమాలు అందిస్తున్నా సుభాష్ రెడ్డి తర్వాతనే అని గొప్పగా కొనియాడారు. కార్యక్రమంలో మంత్రి వెంట ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, జిల్లాకు ఆప్షన్ సభ్యులు రహీముద్దీన్, పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపీపీ అల్లి శేఖర్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మండల, గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం బీసీలకు వ్యతిరేకం

బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర ప్రభుత్వం బీసీలకు వ్యతిరేకం అని, బీసీల వాటా బీసీలకు ఇవ్వకుంటే కేంద్ర మంత్రులను తెలంగాణలో తిరగనివ్వమని బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఉన్నారు. శుక్రవారం సంగారెడ్డి వచ్చిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా దేశాన్ని పాలించిన వివిధ రాజకీయ పార్టీలు బీసీలను నిర్లక్ష్యం చేశాయన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీకు వ్యతిరేక వైఖరి అవలంబిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా బీసీ కులాలను అణచి పెడుతున్నదన్నారు. విద్యలో, ఉద్యోగాల్లో, దామాషా ప్రకారం వాటాలు ఇవ్వాలన్నారు. రాజకీయాలకతీతంగా బీసీ నాయకులు ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. చొరవ తీసుకొని బీసీల పక్షాన పోరాటం చేయడానికి ముందుకొచ్చిన సీఎం కేసీఆర్‌ను అభినందించారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్, జిల్లా టి జి ఓ అధ్యక్షులు వైద్యనాథ్, మైనారిటీ నాయకుడు ఉస్మాన్ అలీ, విద్యార్థి నాయకుడు అఖిల్, ఉద్యోగ సంఘం నాయకుడు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు ఆపన్నహస్తం

ఎమ్మెల్యే సొంత నిధులతో నిర్మించిన మత్స్యకార భవనం ప్రారంభోత్సవం



నవ తెలంగాణ-పటాన్ చెరు

మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్నారని, పటాన్‌చెరు నియోజకవర్గంలోని మత్స్యకారుల అభ్యున్నతికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు పట్టణంలోని తిమ్మక్క చెరువు కట్ట పైన జీవిఆర్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో రూ.20 లక్షల సొంత నిధులతో నిర్మించిన దుకాణాల సముదాయం, సామాజిక భవనాలను ఆయన ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో నీలి విప్లవం సృష్టించారని అన్నారు. నూతనంగా నిర్మించిన భవనంలో రెండు దుకాణాలు, స్టోరేజీ సదుపాయంతో కూడిన గదిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, పట్టణ పెద్దలు పాల్గొన్నారు.

పెంచిన ఇంటి పన్నులను వెంటనే ఉపసంహరించుకోవాలి

నవ తెలంగాణ-అమీన్‌పూర్



మున్సిపాలిటీలో పెంచిన ఇంటి పన్నులను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) పటాన్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శి నాయిని నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయంపై అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్‌కు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నులు భారీగా పెంచడంతో సామాన్య ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతారన్నారు. చుట్టుపక్కల అనేక ప్రైవేటు పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు, చాలీచాలని జీతాలతో జీవనం సాగిస్తున్నారని ఆవేదన చెందారు. ఇప్పటికే గ్యాస్ ,పెట్రోల్, డీజిల్ ఇతర నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరిగిన పరిస్థితులు ఉన్నాయన్నారు. పిల్లల చదువులు వైద్యం ఖర్చులకు వచ్చే జీతాలు సరిపోక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితుల్లో ఇంటి పన్ను పెరగడం మూలంగా మరింత భారం పడుతుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న పన్ను కంటే పదింతలు పెంచడం సరైంది కాదన్నారు. మున్సిపల్ పరిపాలన కమిటీ ఏకగ్రీవంగా పన్నుల తగ్గింపు కోసం తీర్మానం చేసి సంబంధిత అధికారులకు పంపాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు జార్జ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, మల్లయ్య, అంజిరెడ్డి, కిషోర్, బిక్షం ,ఆర్ సి మూర్తి పాల్గొన్నారు.

హత్య కేసు నిందితులకు జైలు శిక్ష



నవ తెలంగాణ-వట్‌పల్లి

ప్రియుడితో వివాహేతర సంబంధం పెట్టుకొని కట్టుకున్న భర్తను హత్య చేసిన ఘటనలో ఇద్దరికి జీవిత ఖైదీగా శిక్షతో పాటు రూ. వెయ్యి జరిమానా విధిస్తూ సంగారెడ్డి జిల్లా కోర్టు మెజిస్ట్రేట్ శశిధర్‌రెడ్డి తీర్పు వెలువరించారు. పోలీసుల కథనం ప్రకారం... 2015లో అల్లాదుర్గం మండలంలోని పోతులబొగుడ గ్రామానికి కొంత దూరంలో తొంట నర్సింలు తండ్రి దుర్గయ్య మేస్త్రీ పని చేసుకుంటూ పాస్టర్‌గా సేవ చేస్తుండేవాడు. దీంతో చర్చి నిర్మాణం చేపట్టి అందులోనే భార్య సుశీల, కూతురుతో కలిసి ఉంటున్నారు. నర్సింలు భార్య సుశీల మునిపల్లి మండలం మగ్దమ్‌పల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ చింతల గట్టు కుమార్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుంది. తన సుఖానికి భర్త అడ్డువస్తున్నాడని పథకం ప్రకారం నిద్రిస్తున్న సమయంలో నరసింహులు(45) మెడకు తాడుతో బిగించి ప్రియుడితో కలిసి హత్య చేసింది. చర్చి లోపలనే గుంత తీసి శవాన్ని పాతిపెట్టారు. వారం రోజులుగా నర్సింలు కనిపించకపోవడంతో కుటుంబీకులు సుశీలపై అనుమానం వచ్చి ప్రశ్నించగా తనకేమీ తెలియదన్నట్టు వ్యవహరించింది. తొంట పోచయ్య అప్పటి అల్లాదుర్గం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకొని నర్సింలు భార్య సుశీలను విచారించారు. ప్రియుడు చింతల గట్టు కుమార్‌తో కలిసి హత్య చేశామని నేరం అంగీకరించారు. పాతిపెట్టిన స్థలాన్ని చూపించారు. ఎస్ఐ విజయ్ మోహన్. జోగిపేట సీఐ నాగయ్య కేసు నమోదు చేసి వారిఇద్దనీ రిమాండ్‌కు తరలించారు. పూర్వాపరాలను పరిశీలించిన జడ్జి ఇద్దరికీ జీవిత ఖైద్ శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధించారు. వెంటనే వారిని సంగారెడ్డి జైలుకు తరలించినట్లు ఎస్ఐ అంబర్యా తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-కల్హేర్


రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో కల్హేర్ మండలంలోని మార్డి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సుమారు 30 కుటుంబాలకుపైగా నాయకులు కార్యకర్తలను ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ రామవత్ రామ్ సింగ్. జెడ్పిటిసి నరసింహారెడ్డి. ఎంపీపీ తనయులు జలంధర్. మాజీ ఎంపిటిసి సామెల్. ఉప సర్పంచ్ శ్రీనివాస్. గ్రామ పార్టీ అధ్యక్షుడు చెన్నారెడ్డి. కల్హేర్ మండల ప్రచార కమిటీ చైర్మన్ నాగిరెడ్డి .పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్. గంగాధర్. తదితరులు పాల్గొన్నారు.

పేదింటి పెళ్లికి కేఎస్‌జీ సాయం

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండలం ఊట్ల గ్రామానికి చెందిన బిక్షపతి యాదమ్మ కుమార్తె స్వాతి వివాహానికి పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ రూ.పది వేల ఆర్థిక సాయం శుక్రవారం అందించారు. జిన్నారం మండల ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్ బృందం ఊట్ల ఉపసర్పంచ్ జింకల రవి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పట్లోళ్ల మహేందర్ రెడ్డి,నందు గౌడ్,మహేష్ యాదవ్, అన్నారం శ్రీకాంత్, వడ్ల శ్రీనివాస్, శ్రీను,బండి శంకరయ్య, మీసాల బిక్షపతి, శివకుమార్, మీసాల భాస్కర్, టిల్లు, జీతయ్య, జానీ, భాస్కర్, శేఖర్, భాస్కర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ 2



సంగారెడ్డి

శనివారం 4 మార్చి 2023

నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభం



నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో హెలెన్ వికలాంగుల సేవ సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులు, వృద్దులకు మొదలు పెట్టిన నిత్యాన్నదాన కార్యక్రమాన్ని బీఆర్ఎస్ సంగారెడ్డి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఆత్మకూర్ నాగేష్ శుక్రవారం ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో నాగేష్ మాట్లాడుతూ హెలెన్ సేవ సంస్థ తమ తోటి వికలాంగుల ఆకలి బాధలు తీర్చడానికి ఈ కార్యకమం చేపట్టడం ఎంతో హర్షణీయం అని, ఇలాంటి కార్యక్రమానికి తన వంతు సహాయాన్ని కూడా అందచేసినారు నాగేష్.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పులిమామిడి రాజు, హెలెన్ సంస్థ అధ్యక్షులు సంగమేశ్వర్, బొబ్బిళి గామ మాజీ సర్పంచ్ గోపాల్, మండల %ూ% సెల్ నాయకులు దేవీ సింగ్, బక్కప్ప, ముస్తఫా, సోను మొదలైన వారు పాల్గొన్నారు.

ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ - ఝరాసంగం

ఝరాసంగం మండలంలోని కుప్పానగర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ 29వ జాతర ఉత్సవాల సందర్భంగా శుక్రవారం కరపత్రాన్ని స్థానిక ఎస్ ఐ రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ముందుగా వారికి ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. జాతర ఉత్సవాలు శాంతియుతంగా చేసుకోవాలని, ఏమైనా సమస్య ఉంటే వారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెద్దగోల నారాయణ, గ్రామ పెద్దలు పండరినాథ్, జీ.నర్సింలు, శంకర్, చంద్రప్ప, రవి, రాజ్ కుమార్ స్వామి, కృష్ణ, అడివన్న, యాదగిరి, సంగన్న, బస్వరాజ్ పాటిల్, జగదీష్, ప్రకాశం, చందు కుమార్, రవీందర్, పండారి స్వామి, కమారి పండారి, శివన్న, నాగన్న, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

పేదింటికి నీలం మధు సాయం



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండలం సోలక్ పల్లి గ్రామ నిరుపేద నీరుడు రాజుకు పటాన్చెరువు నియోజకవర్గం బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్ రూ.పది వేల ఆర్థిక సాయం శుక్రవారం అందించారు. రాజు కుటుంబ పెద్దదిక్కును కోల్పోయిన విషయాన్ని ఎన్ ఎమ్ ఆర్ యువసేన నీలం మధు ముదిరాజ్ దృష్టికి తీసుకురావడంతో ఈ సహాయం పటాన్చెరువు నియోజకవర్గ నియోజకవర్గ ఎన్.ఎం.ఆర్ కోఆర్డినేటర్ వీర్నాల సత్యనారాయణ బృందం అందించారు. కార్యక్రమంలో రాల్లకత్వ సర్పంచ్ రాయిని రమ మల్లేశ్, ఐనోల్ నర్సింలు, నిరుడు శ్రీనివాస్,సాయి రాకేష్ వర్మ,అరుణ్ గౌడ్, సోలక్పల్లి పేంట్ శ్ గౌడ్,నూతుల కంటి శ్రీనివాస్,చాకలి మహేశ్, మంగలి సత్యనారా యణ, నిరుడు రమేష్, రామచంద్ర పాల్గొన్నారు.

యాసంగి సాగు పద్ధతులపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండలం కానుకుంట క్లస్టర్ పరిధిలో గల రైతులకు రైతు వేదికలో యాసంగి వరి పంట యాజమాన్య పద్ధతులు, తెగుళ్ల నివారణ పద్ధతుల గురించి శుక్రవారం ఏడీఏ డీజే సురేష్ రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. సమస్యలుంటే మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్‌రావుకు సమాచారం అందజేయాలని తెలిపారు. కార్యక్రమాలో ఏఈఓ అస్మిత, రైతులు తదితరులు పాల్గొన్నారు

అబ్బెంద పాఠశాలలో స్వయం పాలన



నవతెలంగాణ-నారాయణఖేడ్

ప్రాథమిక పాఠశాల అబ్బెందలో స్వయం పరిపాలన దినోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. కలెక్టర్‌గా బిరాదర్ కార్తిక, జిల్లా విద్యాధికారిగా ఎండి సీమ, మండల విద్యాధికారిగా నాగ్గొండ జ్ఞానేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా ఆర్నా ఉమీమ ఉపాధ్యాయులుగా గోపాల్ ప్రియాంక సంధ్యారాణి దేవిక మహేక్ కార్తీక్ అబ్దుల్ మాలిక్ గా వ్యవహరించారు. వివిధ పాత్రలు పోషించిన విద్యార్థులకు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ కోలా పుండ్లికి నాయక్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ బాబు నాయక్, ఉపాధ్యాయులు పోల భూమయ్య, ఏ రవీందర్, ఏ పాండురంగారెడ్డి, స్వరూప రాణి, మంజుల, వసీం లు పాల్గొన్నారు.

యాసంగిలో సోయాబీన్ సాగు శుభపరిణామం



నవతెలంగాణ జహీరాబాద్

వానాకాలంలోనే సాగు చేసే సోయాబీన్ పంట వ్యవసాయ శాఖ అధికారుల ప్రోత్సహంతో రెండో పంటగా ప్రస్తుత యాసంగిలో డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో దాదాపుగా 300 ఎకరాలలో సాగు చేయడం శుభపరిణామం అని ఏడిఏ బిక్షపతి అన్నారు. శుక్రవారం మండలంలోని గోవిందాపూర్ గ్రామంలో యాసంగి రెండవ పంటగా సోయాబీన్ పండిస్తున్న రైతులను అభినందించారు. వారి పంట పొలాలకు పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్, ఆత్మ బి.టి.యం. చరణ్, గ్రామ సర్పంచ్ శంకర్, రైతులు రాజు, జగన్, రాచిరెడ్డి, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీవిత లక్ష్యాలకు పులబాటలు వేసుకోవాలి



నవతెలంగాణ- సదాశివపేట

విద్యార్థులు జీవిత లక్ష్యాలకు పూల బాటలు వేసుకోవాలని సిద్దార్థ కళాశాల ప్రిన్సిపాల్ సుధీర్ గౌడ్ అన్నారు. శుక్రవారం సదాశివపేట పట్టణంలోని సిద్దార్థ పారామెడికల్ కలశాల మొదటి సంవత్సరం విద్యార్థులు రెండో సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధీర్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ నవీన్, అధ్యాపక బృందం కిషన్, చారి, మౌనిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టరేట్ ముట్టడి
- నినాదాలతో దద్దరిల్లిన కలెక్టరేట్ ప్రాంగణం
- నాయకుల అరెస్ట్ విడుదల



నవతెలంగాణ-సంగారెడ్డి

అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మూడు రోజులుగా ఆందోళన చేస్తున్నారు. శుక్రవారం మూడోరోజు కలెక్టరేట్ చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ధర్నా చేశారు. కలెక్టరేట్ వరకు ర్యాలీగా బయలుదేరి గేటు ముందు బైఠాయించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో కలెక్టరేట్ ప్రాంగణం దద్దరిల్లింది. 'వస్తావా బయటికి.. రావాలా లోపటికి. మీరు ఏసీలో.. మేము ఎండల్లోనా. సీఐటీయూ జిందాబాద్. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ధర్నాను విరమించాలని పోలీసులు కోరగా ససేమిరా అంటూ అక్కడే బయతాయించారు. పోలీసులు బలవంతంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, జిల్లా నాయకులు యాదగిరి, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంగను అరెస్టు చేసి వ్యాన్‌లో ఎక్కించారు. నాయకులను అరెస్టు చేయొద్దని అంగన్వాడీలు అడ్డుకున్నారు. తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వ్యాన్‌కు అడ్డంగా నిలచి నినాదాలు చేశారు. పోలీసులు కదలకుండా అంగన్వాడీ టీచర్లు చుట్టుముట్టారు. అతి కష్టంతో పోలీసులు వారిని అక్కడి నుంచి పంపించారు. ఈ సందర్భంగా జి.సాయిలు మాట్లాడుతూ అంగన్వాడీలవి న్యాయమైన కోరికలే అని, గొంతెమ్మ కోరికలు కావని అన్నారు. ఎమ్మెల్యేలకు, మంత్రులకు, సీఎంకు ఇష్టం వచ్చినప్పుడల్లా జీతాలను పెంచుకుంటున్నారని, అంగన్వాడీలకు జీతం ఎందుకు పెంచడం లేదన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశం అంటుతుంటే అంగన్వా డీలు ఎలా బతకాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతభత్యాలను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వా డీలకూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అంగన్వాడీ ఉద్యోగులకు పెన్షన్, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంగ, శశికళ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, ఎం. యాదగిరి, విద్యాసాగర్, సిఐటియు నాయకులు బాబురావు, విద్యాసాగర్,





ప్రవీణ్ కుమార్, దత్తు అంగన్వాడి యూనియన్ నాయకులు, శోభ, విజయలక్ష్మి, నాగేశ్వరి, సంగీత, ఏసుమని కల్పన, జమున, శేకమ్మ శివలక్ష్మి అరుణ గౌరమ్మ, పాల్గొన్నారు.

మంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి

- కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

ఈ నెల 6న జిల్లాలో మంత్రి హరీశ్‌రావు పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 6న రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు సంగారెడ్డి, పటాన్చెరు, జహీరాబాద్, కోహీర్ మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో డిఎఫ్ఓ, డిపిఓ, మెడికల్ కళాశాల, తార డిగ్రీ కళాశాల, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్స్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆసుపత్రుల సమన్వయకర్త,మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మహిళా సాధికారికత

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్‌చెరులో ఘనంగా ప్రారంభమైన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- మొదటి రోజు ఆరు అంశాల్లో క్రీడా పోటీలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మహిళా సాధికారత సాధ్యమైందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పటాన్‌చెరు నియోజకవర్గ స్థాయి మహిళా క్రీడా పోటీలను శుక్రవారం ఉదయం పట్టణంలోని మైత్రి మైదానంలో ఎమ్మెల్యే క్రీడాజ్యోతి వెలిగించి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల కోసం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసిఆర్ కిట్ లాంటి వినూత్న పథకాలతో పాటు అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. పారిశ్రామిక రంగంలో మహిళా పారిశ్రామికవేత్తలకు సబ్సిడీపై రుణాలు అందించడంతోపాటు ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం అందిస్తున్నారని తెలిపారు. ఎంపీపీగా ఉన్నప్పటినుండి నేటి వరకు మహిళా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మహిళ ఉద్యోగినులు, మహిళలు పాల్గొన్నారు.

గ్యాస్ ధరల పెంపు మోడీ పాలనకు నిదర్శనం



- ఎమ్మెల్యే మాణికరావు

నవ తెలంగాణ జహీరాబాద్

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి సామాన్యులపై మోయలేని భారం మోపిందని, ఇది మోడీ పాలనకు నిదర్శమని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారం మోపిన బీజేపీ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా శుక్రవారం స్థానిక శాసనసభ్యులు శ్రీ కోనింటి మాణిక్ రావు బీఆర్ఎస్ నాయకులతో కలిసి జహీరాబాద్ పట్టణంలోని జాతీయ రహదారిపై అతిథి గృహం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదివరకే పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడంతో నిత్యావసర ధరలు, పెరిగి సతమతం అవుతున్న పేద ప్రజలపై కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలు పెంచి మరింత భారం మోపిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డి సి ఎం ఎస్ చైర్మన్ మల్కాపురం శివ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ కోహీర్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మొహిఉద్దీన్, కేతకీ ఆలయ చైర్మన్ నీల వెంకటేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ లు మహంకాల్ సుభాష్, అల్లాడి నర్సింలు, ముత్యాల చందు, మాజీ కౌన్సిలర్ లు నామ రవికిరణ్, నారాయణ్ రెడ్డి, మోతిరాం, బండి మోహన్, రంగా అరుణ్ కుమార్, మాజీ జెడ్పీటీసీ మాణిక్యమ్మ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు మంజుల, రామ దేవి, పద్మజ, పుణ్యామా, రంగమ్మ, మాజీ సర్పంచ్ వెంకటేశం, నాయకులు వైజ్యనాథ్, ఇజ్రాయేల్ బాబీ, మాయిన్, అక్రమ్, వహీద్, సత్యం ముదిరాజ్, ఉపేందర్, షివాప్ప, లవాన్, మొహమ్మద్ జాకీర్, కళ్లెం చంద్రయ్య, కళ్లెం రవీందర్, తెకుమట్ల గణేష్,



మొహమ్మద్ సిరాజ్, కళ్లెం గోవింద్,దేవి సింఘ్, కరీం, జలీల్, వాసు నాయక్, లక్ష్మీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరల పెంచడానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపుమేరకు శుక్రవారం శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణంలోని 65'వ జాతీయ రహదారి వద్ద గల అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం ధర్నా చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బి.జే.పి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నిత్యావసర ధరలు ఆకాశాన్నంటాయని అన్నారు. మోడీ మాట్లాడితే అచ్చే దిన్ ఆగయ అంటారు కానీ అచ్చే దిన్ కేవలం అధాని, అంబానీ లాంటి కార్పొరేటర్ భడా బాబులకే, సామాన్యుడికి మాత్రం మండుతున్న ధరలతో నిజంగా సచ్చే దిన్ ఆగయా అని మండిపడ్డారు. పెంచిన వంట గ్యాసు ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ నాయకులు వెంకటయ్య , చంద్రారెడ్డి , చక్రపాణి (బొల్లారం మున్సిపల్ బి.ఆర్.ఎస్ పార్టీ బి.సి. సెల్ అధ్యక్షులు), నవీన్ , నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

నర్సాపూర్ ఎంపీపీ జ్యోతిపై అనర్హత వేటు

- తప్పుడు ధ్రువ పత్రాలు సమర్పించారని ఆమెపై ఆరోపణ





నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ ఎంపీపీ జ్యోతిపై అనర్హత వేటు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ అయినట్లు ఎంపీడీవో మార్టిన్ లూథర్ తెలిపారు. శుక్రవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎంపీపీ జ్యోతి తప్పుడు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి నామినేషన్‌కు జత చేసి సమర్పించి ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందినట్లు తెలిపారు. ఎంపీపీ జ్యోతి నామినేషన్ వేసే సమయానికి 18 సంవత్సరాల నిండక పోయినా 18 సంవత్సరాల నిండినట్లు పుట్టిన తేదీ విషయంలో తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి ఎన్నికల్లో గెలుపొందారని చిప్పల్‌తుర్తి ఎంపీటీసీ సంధ్యారాణి, జక్కపల్లి సర్పంచ్ వెంకటలక్ష్మి గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో స్క్రూటినీ కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. అదనపు కలెక్టర్ రమేష్ ,సీఈవో శైలేష్ కుమార్, నర్సాపూర్ ఆర్డీవో సాయిరాం, నర్సాపూర్ ఎంపీడీవో మార్టిన్ లూథర్, హత్నూర పాఠశాల హెచ్ఎంలతో కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కమిటీ విచారణ చేపట్టి గతంలో జ్యోతి చదువుకున్న హత్నూర పాఠశాలకు వెళ్లి పుట్టిన ధ్రువ పత్రం ఆధార్ కార్డు పై ఉన్న పుట్టిన తేదీ కళ్యాణ లక్ష్మి కోసం దరఖాస్తు చేసుకున్న సర్టిఫికెట్ పై పుట్టిన తేదీని పరిశీలించగా మూడింటిలో వేరువేరుగా ఉన్నాయని కమిటీ నిర్ధారించారని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే సమయానికి జ్యోతి వయసు 17 సంవత్సరాల 8 నెలల 16 రోజులు ఉన్నట్లు విచారణలో తేలిందన్నారు. విచారణ నివేదికను కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్‌కు అందజేశారని తెలిపారు. కలెక్టర్ ఆదేశాలతో జడ్పీ సీఈవో శైలేష్ కుమార్ ఎంపీపీ జ్యోతిపై అనర్హత వేటు వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ఎంపీపీ జ్యోతి కి నోటీసులు అందిన వెంటనే ప్రస్తుత వైస్ ఎంపీపీగా వ్యవహరిస్తున్న పి వెంకట నర్సింగరావుకు ఎంపీపీ బాధ్యతలు అప్పగించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

తిరగబడరా స్వామి సినిమా చిత్రీకరణ

- తండోపదండాలుగా తరలివచ్చిన స్థానికులు



నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో తిరగబడరా స్వామి చిత్రాన్ని గత నెల రోజులుగా చిత్రీకరించినట్లు నిర్మాత డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గం లో ఎన్నో అహ్లాదకరమైనటువంటి సీన్లు ఉంటాయి. అక్కడ సినిమాను చిత్రీకరించే అవకాశం తనకు రావడం అదృష్టంగా భావిస్తున్నారని అన్నారు. న్యాల్కల్ మండలంలోని సిద్ధి వినాయక మందిరం జహీరాబాద్ మండలంలోని ప్రైవేట్ చెక్కర పరిశ్రమ పట్టణంలోని హోటల్ లతోపాటు పలు వ్యాపార సముదాయాల్లో షుటింగ్లను చిత్రీకరించినట్లు తెలిపారు. ఈ సినిమా నందు హీరోగా రాజ్ తరుణ్, హీరోయిన్ గా మాల్వి మలహోత్ర, లతోపాటు బిత్తిరి సత్తి లాంటి అనేకమంది సినీ కళాకారులు తమ కళా ప్రదర్శనను నిర్వహించారు .జహీరాబాద్ నియోజకవర్గంలోని యువతి యువకులకు కూడా ఈ సినిమాలో అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. గత వారం రోజులుగా మహేంద్ర అండ్ మహేంద్ర కాలనీకి చెందిన వివిధ ప్రాంతాల్లో షుటింగ్ నిర్వహించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. జహీరాబాద్ నియోజకవర్గం లో 90 శాతం శీను మనం చిత్రీకరించడం ఇది మొదటిసారి ఈ చిత్రం తప్పకుండా వంద రోజులు ఆడడంతో పాటు మంచి గుర్తింపును కూడా తెస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సినిమా తో ఇతర నిర్మాతలు కూడా జహీరాబాద్ నియోజకవర్గం వైపు దృష్టి మళ్లిస్తారని దీంతో జహీరాబాద్ నియోజకవర్గం వివిధ రకాలుగా అభివృద్ధి చెందడంతో పాటు ఇక్కడ యువతకు కూడా ఉపాధి లభిస్తుందని అన్నారు.

సమస్యల వలయంలో ఆదర్శ పాఠశాల

- పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామ శివారులో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాలలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇట్టి విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏ ఒక్క అధికారి స్పందించకపోవడంతో శుక్రవారం ఏబీవీపీ నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో మహిపాల్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ పాఠశాల కళాశాలలో మెరుగైన విద్య అందుతుందనే ఉద్దేశంతో దూర ప్రాంతాల నుంచి సుమారు 700 మంది విద్యను అభ్యసిస్తున్నా కనీస మౌలిక వసతులు కల్పించడంలో పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి ఎఫ్సిబా తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. కనీసం విద్యార్థినులకు మరుగుదొడ్లు లేక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకునే వారేలేర్నారు. పాఠశాల చుట్టూ అపరిశుభ్రత, దోమల బెడదతో విద్యార్థులు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. బాలికల కోసం నిర్మించిన వసతి గృహాన్ని వెంటనే అందుబాటులోకి తెచ్చే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు లేనిపక్షంలో ఏబీవీపీ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శశాంత్ సంగారెడ్డి నగర కార్యదర్శి శ్రీకాంత్ పుల్కల్ మండల నగర కార్యదర్శి వెంకట్ రెడ్డి నాయకులు శివ సాయి దినేష్ తానాజీ తదితరులు పాల్గొన్నారు

వ్యవసాయ శాఖ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి మండలంలోని కలాబ్ గూర్ రైతు వేదిక వద్ద వ్యవసాయ శాఖ క్యాలెండర్ మండల వ్యవసాయ అధికారి ప్రసాద్, గ్రామ ఉపసర్పంచ్, అజయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి గ్రామ రైతులు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ రబీ పంటల సాగులో వరి లో కాండం తొలిచే పురుగు నివారణ చర్యలు గురించి రైతుల కు వివరించారు. కూరగాయల ఆకుకూరల సాగు గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రవణ్ కుమార్, గ్రామ పెద్దలు పాండు సాయికుమార్, గోపాల్, మానెమ్మ, గ్రామ రైతులు రత్నమ్మ, హనుమంతు, నర్సింహులు, చంద్రయ్య, అంజమ్మ, శ్రీనివాస్, అనిత, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు పుస్తె మట్టెల అందజేత



నవ తెలంగాణ-హత్నూర

బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి నిరుపేద వధువు కుటుంబాలకు పుస్తె మట్టెలు అందజేసి ఉదారతను చాటుకున్నారు. మండల పరిధిలోని నవపేట్, దౌల్తాబాద్, చీక్ మద్దూర్ గ్రామాలకు చెందిన వధువుల వివాహాలకు పుస్తెమట్టెలను తన అనుచరుల ద్వారా అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షులు నాగ ప్రభు గౌడ్, ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు బిట్ల మహేష్, బిజెపి నాయకులు హనుమంత్, నవీన్, గణేష్,మల్లేశం, శివ, బాలకృష్ణ, రామచందర్, యాద గౌడ్, సతీష్, పాల్గొన్నారు.

మహిళల హక్కుల కోసం కృషి చేద్దాం

- డాక్టర్ విజయలక్ష్మి పిలుపు



నవతెలంగాణ-జహీరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శ్రామిక్ భవన్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యకార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడారు. 3 నిమిషాల ఉపన్యాసాలు, మహిళలకు సంబంధించిన పాటల పోటీలను నిర్వహిస్తామన్నారు. ఈ నెల 9న ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు శ్వేత, లలిత, అనురాధ, చంద్రకళ, శాంతమ్మ, పులమ్మ, శాయిన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ స్ఫూర్తితో గిరిజనుల అభివృద్ధి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-రామచంద్రాపురం

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గిరిజనుల ఆర్థిక అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు భోజ్యా తండాలో నూతనంగా నిర్మించిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, భవాని మాత దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, స్థానిక కౌన్సిలర్లు, తండావాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

భగవద్గీత శ్లోకాల భావం తెలుసుకోవాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్

విద్యార్థులు భగవద్గీత శ్లోకాలు పాడడంతో పాటు వాటి భావం తెలుసుకోవాలని ఎన్ఆర్ఐ, సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్, శిశు మందిరం పాఠశాల పూర్వ విద్యార్థి పట్లోళ్ల శశి వర్ధన్ రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌ను శశివర్ధన్‌రెడ్డి శుక్రవారం సందర్శించి ప్రార్థనలో పాల్గొన్నారు. ప్రార్థనలో పాల్గొని చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో శిశు మందిరం ప్రభంద కారిణి కార్యదర్శి డాక్టర్ చంద్రశేఖర్, ప్రధానాచార్యులు సంజీవ రెడ్డి, ఆచార్యులు నరేందర్, ప్రచార కమిటీ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, ఆచార్య బృందం శశి వర్ధన్ రెడ్డి ని శాలువా కప్పి సన్మానించి సదాచారం పుస్తకాలను బహూకరించారు. కార్యక్రమంలో ఆచార్యులు లక్ష్మీ నారాయణ, భుమేష్, నిర్మల,అనుపమ, నాగమణి, మాతాజీ లు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో గడపగడపకు కాంగ్రెస్



నవతెలంగాణ-నారాయణఖేడ్


పేదల శ్రేయస్సు కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని గడపగడపకు కాంగ్రెస్ హాత్ సే హాత్ జోడో యాత్ర లో రాకేష్ షెట్కార్ అన్నారు. ఖేడ్ మండలం కొతపల్లిలో ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఖేడ్ సురేష్ షెట్కార్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, కాంగ్రెస్ పార్టీ ప్రణాళికను, రాహుల్ గాంధీ సందేశాన్ని గడపగడపకు చేరవేసే ఉద్దేశంతో తలపెట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ప్రజల కష్ట, సుఖాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తహిర్ అలీ,ఖేడ్ పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిలు పటేల్,ఖేడ్ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్,ఖేడ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు,మాజీ సర్పంచ బోర్ప నారాయణ,భూపాల్ ,విజయ్ స్వామి,శంకర్ నాయక్, డైరెక్టర్ బస్వరాజు,నగరత్నం,గుత్తి రమేష్,వైజనాథ్, రాజు,మోహన్, హేమం, నరశయ్య, ప్రశాంత్, నాగయ్య, శంకర్ పాల్గొన్నారు.

గ్యాస్ బండ ధర్నాలో జిన్నారం గులాబీ శ్రేణులు



నవతెలంగాణ-జిన్నారం

నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరువు పట్టణంలోని జాతీయ రహదారిపై పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన భారీ నిరసన ప్రదర్శన, ధర్నా కార్యక్రమంలో జిన్నారం గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్,బి ఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ బృందం జిన్నారం నుంచి పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పటాన్చెరువుకు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.



ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

టీయూపీఎస్ రాష్ట్ర నాయకులు రాగిరాములు



నవతెలంగాణ-రామాయంపేట

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని పీయూపీఎస్ రాష్ట్ర నాయకులు రాగి రాములు అన్నారు. శుక్రవారం ఆయన రామాయపేటలో మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మహబూబ్ నగర్, హైదరాబాద్, రంగారెడ్డి పీయూపీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, వాటిని పరిష్కరించే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏబీఎస్ రెడ్డిని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట స్వామి, రఘు షా, కృష్ణ మూర్తి, శేఖర్, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీడ్కోలు పార్టీ

అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ ఆధ్వర్యంలో విద్యార్థులు కలిసి వీడ్కోలు పార్టీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులపై దృష్టి సారించి జీవితంలో పైకి ఎదగాలన్నారు. చెడు వ్యసనాలకు పోకుండా చదువుపై శ్రద్ధ వహించి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థినీలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు వీరాంజనేయులు, బాసిత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.



నస్కల్ గ్రామంలో సీసీ రోడ్లు ప్రారంభం



నవతెలంగాణ- నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల్లో భాగంగా మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి సహకారంతో గ్రామానికి మంజూరైన రూ.80 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామంలో అంతర్గత రోడ్లు బాగా లేనందున మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,గ్రామ సర్పంచ్ పంగ కవిత రాజుల ఆధ్వర్యంలో గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి అడగ్గానే ఎన్ఆర్ఈజీఎస్ నిధుల్లో భాగంగా గ్రామానికి 80 లక్షల రూపాయలు మంజూరు చేసిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తీగల జ్యోతి శ్రీనివాస్ గౌడ్, గ్రామ కార్యదర్శి ప్రేమ, గ్రామ అధ్యక్షుడు దుర్గయ్య, వార్డు సభ్యులు నవీన, హబీబ్, మంజుల, రాజు, ఏఎన్ఎం సంతోష, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బాల్రెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ గౌస్, నిజాంపేట మాజీ సొసైటీ చైర్మన్ కిష్టారెడ్డి,గ్రామస్తులు ఎల్లం యాదవ్, మురళి, నర్సింలు, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 16 మేకలు మృతి



నవతెలంగాణ-కౌడిపల్లి

కుక్కల దాడిలో 16 మేకలు మృతి చెందిన సంఘటన కౌడిపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది గురువారం రాత్రి కౌడిపల్లి గ్రామానికి చెందిన ఇట్టబోయిన పోచయ్య తన గొర్ల మేకల కొట్టంలో రాత్రి చుట్టుమట్టు కంచె వేసుకొని తాళం వేసుకొని తన ఇంట్లో నిద్రించాడు. శుక్రవారం ఉదయం వెళ్లి చూడగా అందులో 11 మేక పిల్లలు, 5 మేకలు కుక్కల దాడిలో మృతి చెంది ఉండడంతో ఆయన కన్నీరు మున్నీరయ్యారు. ఉదయాన్నే గ్రామస్తులు కొన్ని కుక్కలు చిన్న చిన్న మేకలను పట్టుకొని వెళుతుండగా చూశారని పోశయ్య విలేకరుల ముందు కన్నీళ్లు పెట్టుకున్నాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆయన కోరుతున్నాడు.

మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

మండలంలో మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి సుడిగాలి పర్యటన కావించి ఇంటింటికి తిరిగి చెక్కుల ను పంపిణీ చేశారు. మండలంలోని గజగట్లపల్లి, మడూర్ గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ బీమా రెండు లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం ద్వారా తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. జెడ్పీటీసీ పట్లోరి మాధవి రాజు, స్థానిక సర్పంచ్ అవుసుల మిన రవీందర్, రైతు బంధు కోఆర్డినేటర్ లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ నాయక్, లక్ష్మీ నరసయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

కోనాపూర్ పాఠశాలలో స్వయం పరిపాలన



నవతెలంగాణ-రామాయంపేట

విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. మండల పరిధిలోని కోనాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాలలోని పరిసరాలు, చెట్లను దత్తత తీసుకొని, పెంచిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం ఉపాధ్యాయులుగా సృజన్ గౌడ్, రోహిత్, హేమశ్రీ, శ్రీజ, అక్షయ, వైష్ణవి, నరేందర్, హరీష్‌లు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులు ఐరేని రవీందర్ గౌడ్, ఉపాధ్యా యులు ఎస్.బి.ఆర్. మహేశ్వరి, జి నాగేశ్వరరావు చైర్మన్ ఎస్ విటల్, వైస్ చైర్మన్ నందు, స్రవంతి, ఎం.డి.ఎం. నిర్వాహకురాలు నరసవ్వలు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దడడం తో పాటు ప్రజా సంక్షేమమే లక్ష్యం గా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నట్టు జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మండలంలోని చైర్‌పర్సన్ దత్తత గ్రామం వెంకటాపూర్ అగ్రహారం గ్రామంలో శుక్రవారం జెడ్పీ చైర్‌పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని కంటి సమస్యల నుంచి దూరం కావాలని సూచించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వ ఆసుపత్రులకు కార్పోరేట్‌కు దీటుగా తయారు చేశారని తెలిపారు.అనంతరం జెడ్పీ నిధులతో ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అలాగే మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ప్రజలు గ్రామంలోని 144 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిని కొందరు రియల్టర్లు పట్టా భూమిగా సృష్టించి రిజిస్ట్రేషన్ చేశారన్నారు. అలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, ఎంపీడీవో యాదగిరిరెడ్డి, వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్, సర్పంచ్ రేణుకా అంజనేయులు, ఉపసర్పంచ్ అంజనేయులు, పార్టీ అధ్యక్షులు నీలగిరిగౌడ్, కాళ్ళకల్ ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, చెట్లగౌరారం సర్పంచ్ నర్సయ్యతో పాటు అధిక సంఖ్యలో నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

చాకిరేవు భారం మోస్తున్న అంగన్వాడీలు

- అంగన్వాడీ వర్కర్ అంటే అంత చులకన
- 3వ రోజు అంగన్వాడీల ధర్నా





నవతెలంగాణ-మెదక్‌రూరల్

అంగన్వాడి వర్కర్స్ అంటే అంత చులకనా, చాకిరేవులాంటి పని భారాన్ని భుజాలపై మోస్తున్న కష్టానికి తగిన ఫలితం లేకపోవడం బాధాకరమని ఐసీడీఎస్‌లో పని చేస్తున్న అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 3 రోజులు సమ్మె నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా 3వ రోజు శుక్రవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి కలెక్టర్ రాజర్షిషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజ్, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అన్నపూర్ణ, నర్సమ్మలు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐసీడీఎస్‌ను పూర్తిగా నిర్వీర్యం చేయాలని కుట్ర చేస్తుందని మండిపడ్డారు. కేంద్రం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను ముందుకు తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రూపాలలో చాకిరేవు పనిభారాన్ని మోపుతున్నారన్నారు. ఎన్నో విధాలుగా తమను వాడుకొని పనులు తీసుకుంటున్నా, సమస్యలు పరిష్కరించాలని ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా చెవిటి వాడి ముందు శంకం ఉదినట్లుగా ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పెంచిన వేతనాలను టీచర్ రూ.1500, మినీ టీచర్ కు రూ.1250లు, ఆయాలకు రూ.750 లు పెంచితే రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా వాడుకోవడం సిగ్గుచేటని అన్నారు. దేశంలో మాతాశిశు మరణాలు తగ్గడంలో అంగన్వాడీల కృషి లేదా అని ప్రశ్నించారు. 26 రకాల పనులు ఆన్లైన్ లో చేయాలంటే పెద్ద తలనొప్పిగా మారిందని గుర్తుచేశారు. వెంటనే ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలని ప్రభుత్వ టీచర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని కోరారు. అప్పటి వరకు కనిసవేతనాలు రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ . పిఎఫ్ కల్పించని , రిటర్మెంట్ బెనిఫిట్స్ టీచర్స్‌కి రూ.8 లక్షలు, ఆయాలకు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . పెండింగులో ఉన్న బిల్లులు వెంటనే అందించాలని కోరారు. సమస్యలు పరిష్కరించని యెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలమణి అంగన్వాడీ నాయకులు వరలక్ష్మి , మంజుల. ధనలక్ష్మి, సుమిత్ర, పద్మ, సీతారామ లక్ష్మీ, శ్యామల, వెంకట్ లక్ష్మీ, అంగుర రామ రాజమని స్వరూప, ప్రమీల , నాగలక్ష్మి, స్వప్న పాల్గొన్నారు.

సామాన్యుడి నడ్డి విరుస్తున్న మోదీ ప్రభుత్వం

- బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా వంటావార్పు
- నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం







నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

అదానీ అంబానీల కోసం దేశ సంపదనే కొల్లగొడుతూ పేద ప్రజలపై పెనుబారాన్ని మోపుతూ పెట్రోల్, గ్యాస్, డీజిల్ వంటి నిత్యావసర వస్తువులపై ధరలను పెచడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ధర్నా పిలుపుతో శుక్రవారం తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన సందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో 400 ఉన్న గ్యాస్ ధరను నరేంద్రమోదీ తొమ్మిది సంవత్సరాల పాలనలో 11 వందల వరకు తీసుకువచ్చి సామాన్యునిపై పెను బారాన్ని మోపిందన్నారు. గ్యాస్ ధరలను పెంచడంతో సుమారు యాభై కోట్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యవసర వస్తువుల ధరలను పెంచడం వల్ల పేద ప్రజలపై పెను బారాన్ని మోపుతున్నాడని దాంతో ప్రజలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని తెలిపారు. పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గ్యాస్ ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి తుగ్లక్ పాలనను కొనసాగిస్తున్న నరేంద్రమోదీని గద్దెదించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు. ధర్నా జాతీయ రహదారిపై ఏర్పాటు చేయడంతో రహదారికి ఇరువైపులా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. వాహదారులు, ప్రయాణీకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి, మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, నాయకులు భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, కాళ్ళకల్ తాజా మాజీ ఇంచార్జ్ సర్పంచ్ ఎస్సీ కాశీదాసన్, మనోహరాబాద్ రైతు సమన్వ సమితి కోఆర్డినేటర్ యంజాల సుధాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్, తూప్రాన్ మండల పార్టీ ప్రదాన కార్యదర్శి పంజాల అంజనేయులుగౌడ్, తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, కాళ్ళకల్ ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు, అధిక సంఖ్యలో నాయకులు మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచడాన్ని నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రమైన శివంపేటలో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో నిరసన తెలిపి ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం ప్రధాన రోడ్డుపై వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హరికృష్ణ, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గౌరె వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ ,మండల కోశాధికారి బండారి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరల పెంపుతో పేద ప్రజలు చిన్నాభిన్నం

కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడంతో సామాన్య ప్రజల బ్రతుకులు చిన్నాభిన్నం అవుతున్నాయని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలు ఖాళీ గ్యాస్ సిలిండర్లతో నిరసన తెలుపుతూ ధర్నా రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. అంతేగాక పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడంతో అన్ని రకాల వస్తువులపై భారం పడి ధరలు ఆకాశాన్నంటుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించకుండా ధరలు పెంచుతూ సామాన్య ప్రజలపై భారం మోపుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని ప్రజలు గద్దె దింపుతారన్నారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, ఆత్మ కమిటీ చైర్మన్ గౌరె వెంకట్ రెడ్డి, నాయకులు భోగ చంద్రశేఖర్, పంబల బిక్షపతి, హబీబ్ ఖాన్, శివకుమార్, సత్యం గౌడ్, నాగేష్, కృపాచారి, దాహుద్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

కేంద్ర ప్రభుత్వం వాణిజ్య గృహ వినియోగ సిలిండర్ల ధరను పెంచడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. మండల వ్యాప్తంగా ఉన్న టీఆర్ఎస్ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సిలిండర్లు గ్యాస్ పెంపు పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా మహిళలు, పార్టీ నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేకసార్లు గ్యాస్ ధరలు పెట్రోలు డీజిల్ నిత్యవసర సరుకులు ధరలు పెంచి పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజలపై కక్షగట్టి మరోసారి ఆకస్మాత్తుగా పెద్ద ఎత్తున గ్యాస్ ధరను పెంచడం పట్ల నిరసన జ్వాల చెలరేగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేష్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి, ఆముదాంజనేయులు, పలు గ్రామాల సర్పంచులు మల్లేష్ గౌడ్, అశోక్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, మాజీ మార్కెటింగ్ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, మహిళా సంఘం సభ్యురాలు ముక్తాబై, మాజీ ఎంపీటీసీ జగ్గ అశోక్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ మండల అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గంగాధర్, మహేందర్ రెడ్డి, శివరాములు, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రగతి పనులు వేగవంతం చేయాలి

నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి
జిల్లా కలెక్టర్ రాజర్షిషా




నవతెలంగాణ-రామాయంపేట

ప్రగతిలో ఉన్న నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ తో కలిసి శుక్రవారం రామాయంపేటలో సుడిగాలి పర్యటన చేసి నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, వైకుంఠ ధామం, వెజ్, నాన్-వెజ్ మార్కెట్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ రామాయంపేట లో నిర్మిస్తున్న 304 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మిగిలిపోయిన చిన్న చిన్న పనులను ఈ నెల 8వ తేదిలోగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సెప్టిక్ ట్యాంక్, మురుగు కాలువల నిర్మాణం పూర్తి కాగా విద్యుత్, మంచి నీటి సౌకర్యం వంటి మిగిలిన కొన్ని పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఓ.పి. సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ వార్డులను సందర్శించి ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాలు ఉన్నందున ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. గర్భిణీ స్త్రీ కి, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించి సాధ్యమైనంత వరకు సాధారణ కాన్పులకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. నూతనంగా వచ్చిన ఎక్స్ రే మిషన్‌ను త్వరలో అందుబాటులో ఉంచాలని, యెన్.సి.డి. కిట్లు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ఆసుపత్రిలోని అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, మందుల స్టాక్ రిజిస్టర్ ఎప్పటికప్పుడు అప్ డేట్ చేస్తుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఈ సత్యనారాయణ రెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, సిహెచ్ సి సూపరింటెండెంట్ లింబాద్రి, మునిసిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్, ఇంచార్జి మునిసిపల్ కమీషనర్ ఉమాదేవి, తహశీల్దార్ మన్నన్ పాల్గొన్నారు.

ప్రకృతి సమతుల్యానికి మొక్కల పెంపకం

జిల్లా కలెక్టర్ రాజర్షిషా





నవతెలంగాణ-మెదక్ రూరల్

మానవాళి మనుగడకు ప్రకృతి సమతుల్యానికి మొక్కల పెంపకం ప్రాధాన్యతను గుర్తించిన ప్రభుత్వం 8 విడతలుగా హరితహారం కార్యక్రమం చేపట్టి దిగ్విజయంగా పూర్తి చేసిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో కలిసి ఈ సంవత్సరం వివిధ శాఖల ద్వారా నాటాల్సిన మొక్కల లక్ష్యం, వచ్చే సంవత్సరానికి నర్సరీలలో మొక్కల పెంపకంపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. 9వ విడత హరిత హారానికి కేటాయించిన లక్ష్య సాధనకు సిద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. వచ్చే వానాకాలంలో 23 శాఖల ద్వారా 36,01,900 మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, అదేవిధంగా 2024 సంవత్సరంలో 34,08,200 మొక్కల పెంపకానికి కార్యాచరణ రూపొందించామన్నారు. రహదారులకు ఇరువైపులా రెండు వరుసలలో మల్టి లెవల్ ప్లాంటేషన్ ఖచ్చితంగా చేపట్టాలన్నారు. అవసరమైన మొక్కలు నర్సరీలలో అందుబాటులో ఉన్నాయా లేదా అనేది క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అవసరమైన మొక్కలకు ముందుగానే అటవీ శాఖాధికారులకు ఇండెంట్ పెట్టాలను సూచించారు. నూతన కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవానికి త్వరలో సీఎం, రాష్ట్ర స్థాయి అధికారులు రోడ్డు మార్గం ద్వారా జిల్లాకు వచ్చే అవకాశముందన్నారు. కాబట్టి తూప్రాన్, నర్సాపూర్ రెండు మార్గాల పరిధిలోని మునిసిపాలిటీలు, 42 గ్రామ పంచాయతీలు తమ పరిధిలోని అన్ని రహదారులను రెండు లేదా మూడు వరుసలతో మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. సమయం తక్కువగా ఉన్నందున ఈ నెలాఖరులోగా రహదారుల వెంట చక్కటి మొక్కలు నాటి పచ్చదనం ఉట్టిపడేలా పర్యవేక్షించాలన్నారు. అందరు సమన్వయంతో పనిచేస్తూ అవసరమైతే మండల వనరులు వినియోగించుకుంటూ ప్రశంసలు పొందేలా పనిచేయాలని, అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి రవి ప్రసాద్, డిఆర్ డిఓ శ్రీనివాస్, వ్యవసాయాధికారి ఆయేషా కుమారి, ఉద్యాన అధికారి నర్సయ్య, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, మునిసిపల్ కమీషనర్లు జానకి రామ్ సాగర్, మోహన్, వెంకట గోపాల్, ఉమాదేవి , ఫారెస్ట్ రేంజ్ అధికారులు, మండల్ పరిషద్ అధికారులు, ఏ.పి.ఓ.లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

హవేలి ఘనపూర్ మండలం తొగిట గ్రామ పంచాయతీ రాయిన్ చెరువు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ట మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీకి ఆలయకమిటీ ప్రముఖులు సాదర ఆహ్వానం పలికారు. అనంతరం ఎమ్మెల్సీ నూతనంగా ప్రతిష్ఠించిన ఆంజనేయ స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. స్థానిక ఎంపీటీసీ మాణిక్య రెడ్డి, ఆలయ కమిటీ నాయకులు ఎమ్మెల్సీని శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీతో పాటు సర్పంచ్ లు దేవా గౌడ్, మన్నె లక్ష్మీనారాయణ, నోముల శ్రీకాంత్, మహిపాల్ రెడ్డి, శ్రీను నాయక్, పార్టీ నాయకులు గోపాల్ రావు, జైపాల్ రెడ్డిలు ఉన్నారు.

ఆలయానికి రూ.10లక్షల విరాళం

హవేలీ ఘనపూర్ మండలంలోని శుక్రవారం రాయిన్ చెరువు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ పునర్ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ప్రాంగణంలో జరిగిన యాగంలో పాల్గొన్నారు అనంతరం నూతనంగా నిర్మించిన ఆలయాన్ని సందర్శించి శ్రీ ఆంజనేయ స్వామి వారికి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన నిర్మించిన ఆలయానికి రూ.10 లక్షల నిధులతో పాటు గ్రామానికి సిసి రోడ్డు,ఖాళీ స్థలాలు ఉన్నవారికి డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేశారు. అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు ఇస్తానని తెలిపారు. ఆంజనేయ స్వామికి ఆలయం పునర్నిర్మాణంలో భాగంగా మండలంతో పాటు గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆమె కోరారు. సర్పంచ్ శ్రీహరి, ఎంపీటీసీ కసిరెడ్డి మాణిక్య రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకు లు సతీష్ రావు, రామచంద్ర రెడ్డి, మేకల సాయిలు, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, రాజేశ్వరరావు, ఆలయ నిర్మాణ దాతలు కృష్టారెడ్డి, యశోద దంపతులు, గోపాల్ రెడ్డి, వేణు శర్మ పాల్గొన్నారు.

పేదింటి వధువుల వివాహానికి పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు సేవా రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ పేదింటి వధువుల వివాహాలకు పుస్తె మట్టెలను అందజేశారు . శుక్రవారం పిల్లుట్ల గ్రామానికి చెందిన పెద్దపులి వెంకటేష్ రాధా దంపతుల కూతురు దివ్య వివాహానికి. శివంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామానికి చెందిన పానుగంటి లక్ష్మీ దశరథ్ దంపతుల కూతురు శ్వేత వివాహానికి. బండారి గంగాధర్ పుస్తె మట్టెలను అందజేశారు.

సర్వసభ్య సమావేశం వాయిదా



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల పరిషత్ కార్యాల యంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన జరగాల్సిన సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. కొంతమంది ఎంపీటీసీలు అనివార్య కారణాలవల్ల హాజరు కాలేకపోయారు. ఈ సర్వసభ్య సమావేశం శనివారం తిరిగి నిర్వహించబడుతుందని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ తెలిపారు.



మనఊరు-మనబడితో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ



నవతెలంగాణ-దుబ్బాక

మనఊరు-మనబడి పథకంతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ చేకూరుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని దుంపలపల్లి వార్డులో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు-మనబడి (ఎంఓఎంబి) నిధులు రూ.52.62 లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన "అదనపు తరగతి గదుల" పనులకు 4 వ వార్డు కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్, ఎంఈఓ జోగు ప్రభుదాస్,ఎస్ఎంసి చైర్మన్ మద్ది సంతోష్ కుమార్‌లతో కలిసి భూమి పూజ చేశారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పేద విద్యార్థులకు మెరుగైన విద్యనందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, ఎస్ఎంసి వైస్ చైర్ పర్సన్ కమటం సంతోషిని, బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు అధికం బాలకిషన్ గౌడ్, ఎస్ఎమ్ సి సభ్యులు నిమ్మ దేవలక్ష్మి, గణేష్ పలువురు పాల్గొన్నారు.

పనులు నాణ్యతగా జరగాలి



- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నవతెలంగాణ-గజ్వేల్

పనులు నాణ్యతగా జరగాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డులో కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్‌తో కలిసి వార్డులో విస్తృతంగా పర్యటించారు. వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి పనులు నాణ్యతగా జరగాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వార్డులో రావద్దని సమస్యలపై కౌన్సిలర్ తో చర్చిస్తున్నట్లు చెప్పారు. ఏడో వార్డును సీసీ రోడ్లు వెంటనే పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు పూర్తి చేయాలన్నారు. అంతేకాకుండా వాటర్ క్యూరింగ్ కూడా చాలావరకు చేయాలన్నారు. అసలే వేసవికాలం అయినందున సీసీ రోడ్లకు క్యూరింగ్ ఎంతో అవసరం అన్నారు.

నారాయణరావుపేటలో పశు వైద్యశాలను ఏర్పాటు చేయాలి



- టీపీసీసీ ఫిషర్మెన్ సెక్రెటరీ గౌటి బాబేష్

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

నారాయణరావుపేటలో పశు వైద్యశాలను ఏర్పాటు చేయాలని టీపీసీసీ ఫిషర్మెన్ సెక్రెటరీ గౌటి బాబేష్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా పశు వైద్య అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో పశు వైద్యశాల కొన్ని సంవత్సరాల నుంచి గ్రామంలో ఉండేది. దీనివల్ల చుట్టుపక్క గ్రామాల రైతులు వారి పశువులను తీసుకొచ్చి వాటికి పరీక్షలు చేయించుకునేవారన్నారు. కానీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పశువులకు వైద్యశాల పూర్తిగా కనుమరుగయిందన్నారు. రైతులు వైద్యం కోసం చింతమడక లేదా గుర్రాల గొందికి తీసుకెళ్లడం చాలా ఇబ్బందికి గురవుతున్నారన్నారు. మండలం ఏర్పడి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా పశువైద్య శాల ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా పశు వైద్యశాల ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. గ్రామ శాఖ అధ్యక్షులు బీట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కంటి వెలుగు విజయవంతం



నవతెలంగాణ-గజ్వేల్

కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగిందని గజ్వేల్ మండలం అనంతరావుపల్లి సర్పంచ్ దాసరి మహేందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ఆర్థికంగా లేని వారికి ఈ కంటి శిబిరాలు ఎంతో ఉపయోగ పడుతున్నాయన్నారు. విలువైన వైద్యాన్ని అందిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేతమ్మ, సెక్రటరీ జ్యోతి, వార్డు సభ్యులు, డాక్టర్స్ పవిత్ర, బాలకృష్ణ, డీఈఓ నిఖిల్, శ్రావణి, సిస్టర్స్ చిత్రకళ, ఏఎన్ఎంలు లావణ్య, ఆశా వర్కర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను కలసిన బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మౌలిక సదుపాయాల చైర్మన్ డా. ఎర్రోళ్ల శ్రీనివాస్ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సన్మానించారు. ఆయనను కలసిన వారిలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మదాసు శ్రీనివాస్, ఎంపిటీసి ఫోరం రాష్ట్ర వర్కింగ్ సభ్యులు దేవి రవీందర్, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్, బీఆర్ఎస్ గజ్వేల్ మండలాధ్యక్షులు బెండ మధు, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, జగదేవపూర్ మాజీ సర్పంచ్ కొంపల్లి కర్ణాకర్ ముదిరాజ్, బీఆర్ఎస్ యూత్ నాయకులు అలేటి సంతోష్ రెడ్డి,అజయ్ పటేల్, టి.అజయ్ రెడ్డి, బెజగామ యాదగిరి తదితరులున్నారు.

ఘనంగా ఎంపీడీఓ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బెజ్జంకి

ఎంపీడీఓ దమ్మని రాము జన్మదిన వేడుకలు శుక్రవారం మండలంలో ఘనంగా జరిగాయి. లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం అద్వర్యంలో కేక్ కట్ చేసి ఎంపీడీఓ రాము జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండలంలోని యువత, ప్రజాసంఘాల నాయకులు, అయా గ్రామాల ప్రజాప్రతినిధులు ఎంపీడీఓను శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

జంగపల్లి ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-మిరుదొడ్డి

భూంపల్లి అక్బర్‌పేట మండలం జంగపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డీఈఓగా సాహితి, ప్రధాన ఉపాధ్యాయులుగా చరణ్, ఎంఈఓగా గణేష్, ఉపాధ్యాయులుగా మానస, రవళి, అనిల్, సాయికిరణ్. అటెండర్‌గా అజయ్, స్వామి తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైదుగుల భాస్కర్, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, వెంకటేష్, రవి, సౌజన్య, శ్రీకాంత్ రెడ్డి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

చౌదర్‌పల్లిలో కంటి వెలుగు



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దృష్టిలోప నివారణకు ప్రభుత్వం కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు, కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేస్తోందని చౌదర్ పల్లి సర్పంచ్ కుమ్మరెంకు కుమార్ అన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కేంద్రాన్ని శుక్రవారం ఉప సర్పంచ్ అచ్చంగారి అరుణ ఇస్తారి, ఎంపీడీవో వేలేటి భాస్కర శర్మలతో కలిసి సర్పంచ్ కుమ్మరెంకు కుమార్ ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ కంటి పరీక్షలు చేయించుకుని విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా తెలంగాణ ప్రజలందరికీ కంటి పరీక్షలు చేసి సంపూర్ణ అంధత్వ నివారణే లక్ష్యంగా పని చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరేందర్ రెడ్డి, ఏపీఎం డాకయ్య, పంచాయతీ సెక్రెటరీ చింతల కిషన్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అచ్చంగారి రాజు, సీఏ హైమావతి, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సూపర్వైజర్ స్వరూప, టీచర్ విజయ, ఆశాలు, వార్డు సభ్యులు బండారి పర్శయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె

- కలెక్టరేట్ ఎదుట 3వ రోజు ధర్నా
- అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం పద్మ



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్, ఆయాల సమస్యలను తక్షణమే పరిష్కరించపోతే నిరవధిక సమ్మె చేపడతామని అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం పద్మ డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయం ముందు మూడవ రోజు శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. పద్మ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు కల్పించాలి డిమాండ్ చేశారు. 2018 అక్టోబర్లో కేంద్రం పెంచిన వేతనం అంగన్వాడీ టీచర్లకు రూ.1,500/-లు, హెల్పర్లకు రూ.750/-లు,మినీ వర్కర్లకు రూ.1,250/-లు రాష్ట్ర ప్రభుత్వం ఎరియర్స్‌తో సహా చెల్లించాలన్నారు. 2017 నుంచి టిఎ,డిఎ బకాయిలు మొత్తం చెల్లించాలన్నారు. దీనికి సరిపడా బడ్జెట్‌ను వెంటనే రిలీజ్ చేయాలన్నారు. 3 సం.రాల రేషన్ షాపు ట్రాన్స్ పోర్ట్ చార్జీలను వెంటనే చెల్లించాలన్నారు. పిఆర్సి ఎరియర్స్ 2021 జూలై, అక్టోబర్, నవంబర్ మూడు నెలలవి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడిలలో ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలనీ,ఈ సమస్య పరిష్కార కోసం తక్షణమే చర్యలు చేపట్టాలని, మదర్స్ కమిటీలకు చైర్మన్‌గా తల్లులను మాత్రమే నియమించాలని, గ్రామ సర్పంచులను చైర్మన్ నియామకం చేసే పద్దతిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా మినీ అంగన్వాడీ సెంటర్లంటిని మెయిన్ సెంటర్లుగా గుర్తించి అంగన్వాడీ ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. వేతనంతో కూడిన మెడికల్ సెలవులు అమలు చేయాలని కోరారు. 2017 నుంచి ఇంక్రిమెంట్, ఇన్చార్జ్ అలవెన్స్ బకాయిలు చెల్లించాన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాలకు (ఈవెంట్స్) ఇచ్చే డబ్బులు రూ.250/-ల నుంచి రూ.2,000/-లకు పెంచాలని రేషన్ బియ్యాన్ని శుభ్రపరిచిన వెహికల్ ద్వారానే సప్లై చేయాలని డిమాండ్ చేశారు. ఎండకాలంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలన్నారు. జీవో. నెం 14, 19, 8 లను వెంటనే సవరించి అంగన్వాడీ ఉద్యోగులకు ఆసరా, కళ్యాణ లక్ష్మి, తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు సంఘీభావంగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ చంద్ర రెడ్డి, హమాలీ యూనియన్ రాష్ట్ర కోశాధికారి ఎం. కనకయ్య వీఆర్ఎల సంఘం రాష్ట్ర ఉపాధ్యకులు అమ్ముల బాలనర్సు మాట్లాడారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యకులు దాసరి కళావతి, జిల్లా కోశాధికారి భాస్కర్, జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి జిల్లా కోశాధికారి పద్మ, నాయకులు లక్ష్మి,కళావతి, రమ, విజయ, లక్ష్మి, భూలక్ష్మి బసవరాని, అనిత, ప్రేమలత, శ్యామల, వీణ, స్వరూప, బాలమణి భాగ్యలక్ష్మి స్వరూప యాదమ్మ మమత కనకధారా,జ్యోతి, బాబాయి, తారా, లక్ష్మి నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎంపీ



నవతెలంగాణ-దౌల్తాబాద్

తెలంగాణ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గాజులపల్లి, దొమ్మాటలో వలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపీ శ్రీకారం చుట్టారు. గాజులపల్లిలో నిర్మిస్తున్న కట్టు కాలువ పనులను పరిశీలించారు. దొమ్మటలో కబరిస్తాన్‌ను ప్రహరీ గోడ నిర్మాణం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంకు, కుమ్మరి సంఘం భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. గాజులపల్లి, దొమ్మట గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఎగురవేశారు. గాజులపల్లిలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు భూమి పూజ చేశారు. దౌల్తాబాద్ విద్యుత్ ఏఈ వాసుదేవరావును ఎంపీ సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుబ్బాక అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. నియోజకవర్గంలోని పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ రోడ్ల రిన్యువల్‌తో పాటు పలు కొత్త రోడ్ల నిర్మాణంకు నిధులు మంజూరు చేయించామన్నారు. అభివృద్ధి పనులకు తాము నిధులు మంజూరు చేయిస్తే. సిగ్గు లేకుండా బీజేపీ నాయకులు తాము మంజూరు చేయించినట్లు చెప్పుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కొండపోచమ్మ కాలువ పరిధిలోని దుబ్బాక నియోజకవర్గంలోని సాగునీటి కాలువలను పూర్తి చేయించి చెరువు కుంటాల్లోకి నీటిని విడుదల చేయించి సస్యశ్యామలం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగాధరి సంధ్యా రవీందర్, జిల్లా కోఆప్షన్ సభ్యులు రహీముద్దీన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పోచయ్య, సర్పంచులు శ్రీనివాస్, పూజిత, సూరంపల్లి నర్సింలు బండి రాజు ,నాయకులు దయాకర్ ,ప్రేమ్, తాజా మాజీ సర్పంచ్ గన్నమనేని మోహన్ రావు, పెరమండ్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు

- మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య
- నంగునూరు మార్కెట్ పాలకవర్గం సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-నంగునూరు

రైతుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం పథకాలను చేపడుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య తెలిపారు. నంగునూరు మార్కెట్ కమిటీ పాలకవర్గం సమావేశం మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య అధ్యక్షతన సిద్దన్నపేట మార్కెట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య మాట్లాడుతూ రైతు అభివృద్ధి కోసం , రైతు శ్రేయస్సు కోసం దేశంలో లేని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి రైతు అభ్యున్నతికి, ఆర్థిక పురోగతికి తోడ్పడుతుందన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరతో పాటుగా పండిచిన పంటలను కొనుగోలు చేస్తూ వారికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఎరువులను సకాలంలో అందిస్తు రైతులకు అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తున్నదన్నారు. సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత , మంత్రి హరీశ్ రావు ఎల్లవేళలా మార్కెట్ అభివృద్ధికి పాటుపడుతూ సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. మార్కెట్ అభివృద్ధి పనుల కోసం రూ.67 లక్షలను చేయించారన్నారు. మార్కెట్ పాలకవర్గం, రైతుల పక్షాన మంతిత్రి హరీశ్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తిప్పని నాగేంద్రం, సొసైటీ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, సర్పంచ్ డాకురి కనుకవ్వ, మార్కెట్ సెక్రెటరీ వెంకటయ్య, పాలకవర్గం సభ్యులు బూసిరెడ్డి నరోత్తం రెడ్డి, వల్లపురెడ్డి మోహన్ రెడ్డి,రేకులపల్లి వెంకట్ రెడ్డి, బండి మల్లేశం,మూల లక్ష్మారెడ్డి,ఎనగందుల రవి, బుఖ్యా కమలమ్మ, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు మరింత మెరుగుపరుద్దాం

- పన్ను వసూళ్లు 100 శాతం చేద్దాం
- సమీక్ష సమావేశంలో కమిషనర్ సంపత్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

పారిశుద్ధ్య పనులు మరింత మెరుగు పరుద్దామని, పన్ను వసూలు 100 శాతం చేద్దామని మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బందితో కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022-2023 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున బిల్ కలెక్టర్‌లు తమకు సంబంధించిన ఇంటి పన్ను, నీటి పన్ను 100 శాతం వసూళ్ల చేయాలని, మరో 28 రోజులు మాత్రమే మిగిలి ఉందని, కష్టపడి పన్నులు 100 శాతం వసూలు చేయాలని ఆదేశించారు. నల్లా కనెక్షన్ ఉన్న ప్రతి ఇంటి నల్ల ఆన్లైన్‌లో తప్పనిసరిగా ఉండాలన్నారు. పట్టణ ప్రజలు సైతం మున్సిపాలిటికి సహకరిస్తూ ఇంటి, నీటి పన్నులు చెల్లించాలని, పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. వ్యాపార లైసెన్స్ సైతం ప్రతి దుకాణదారుడు తీసుకునేలా ఫీల్డ్ మీదకి సిబ్బంది వెళ్లాలన్నారు. పట్టణ ప్రజలు 2022-23 ఇంటి, నీటి పన్ను చెల్లించి అపరాధ రుసుం బారిన పడకుండా ఉండాలన్నారు. అడ్వర్టైజ్మెంట్ సైతం పూర్తి స్థాయిలో వసూలు చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఎక్కడ కూడా అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జరగకుండా చూడాలన్నారు. పట్టణంలోని ఫుట్‌పాత్‌లను సైతం ఆక్రమణకు గురికాకుండా చూడాలని, ఫుట్‌పాత్‌లు కేవలం పాదాచారుల కోసమేనన్నారు. పట్టణంలో అభివృద్ధి పనులు, సీసీ, బీటీ రోడ్లు కమ్యూనిటీ హాల్‌లు ఇతరత్రా అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఏఈలను ఆదేశించారు.

ఘనంగా వీరభద్ర స్వామి రథోత్సవం



నవతెలంగాణ రాయపోల్:

ప్రసన్న వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు గత రెండు రోజులుగా రాయపోల్ మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అలాగే రెండో రోజు శుక్రవారం రోజున ఉదయం అగ్ని గుండం, శ్రీ స్వామివారి రథోత్సవం, రుత్విక్ సన్మానం, అనంతరం అన్నదాన కార్యక్రమం , సాయంత్రం దోపుసేవ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నిర్వహించిన రథోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో డప్పు చప్పుళ్ళ మధ్యయ స్వామివారిని ఊరేగించారు. దీంతో వడ్డేపల్లిలో రెండు రోజులుగా జరుగుతున్న వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఉత్సవాల్లో వడ్డేపల్లితో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. వడ్డేపల్లి, దొడ్డ పల్లి, వీరా రెడ్డి పల్లి, అప్పాయిపల్లి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా మంచినీరు చలువ పందిరి అన్నిరకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని వడ్డే పల్లి గ్రామ సర్పంచ్ బచ్చు చంద్రశేఖర్ తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ -గజ్వేల్

మండలంలోని కోల్గూర్ గ్రామానికి చెందిన దావత్ నాగరాజు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ. 65 వేలు, కిషన్ గౌడ్‌కు రూ.19 వేలు, అల్వాల రాజుకు రూ.9.500ల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంపీటీసీ గొడుగు జ్యోతి స్వామి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీవ్‌రావుల కృషితో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధితో పాటు పేదలకు ఆదుకుంటున్నమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గొల్ల స్వామి, వార్డు మెంబర్ ప్రభాకర్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొండల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మల్లయ్య, బీక్షపతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

- సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్‌ను కలసిన రవీందర్



నవతెలంగాణ-సిద్దిపేట

సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం ఇచ్చి, సన్మానించామని అఖిల తెలంగాణ రేషన్ డీలర్ల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు దొమ్మాటి రవీందర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గత మూడు నెలల నుంచి డీలర్లు కమిషన్ విషయంలో పడుతున్న ఇబ్బంది, గోడౌన్‌లో నుంచి సరైన తూకం రాకుండా ఇబ్బంది పడుతున్న అంశాలు, కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రూ.90ల కమిషన్ రాష్ట్ర ప్రభుత్వం ఇంకా అమలు చేయకపోవడంపై సుదీర్ఘంగా చర్చించగా, సానుకూలంగా స్పందించారని తెలిపారు. రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారాల గురించి ఆయా జిల్లాల రేషన్ డీలర్ల కార్యవర్గాలతో ఒక ప్రత్యేక సమావేశం 4న ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డీలర్ల పలు సమస్యలు త్వర లోనే సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి ఈ సమావేశం తోడ్పడుతుంద ని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దేశెట్టి తిరుపతి పాల్గొన్నారు.

బీజేపీ నాయకులను గ్రామాల్లోకి రానివ్వొద్దు



- మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-మద్దూరు

గ్యాస్ ధరలు అధికంగా పెంచిన బీజేపీ నాయకులను గ్రామాల్లోకి రానివ్వద్దు అని మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆదేశాల మేరకు మద్దూరు దూల్మిట్ట ఉమ్మడి మండల టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ ధర పెంపుపై కట్టెల పొయ్యి పై వంటా వార్పు చేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశ సంపదను అదాని లాంటి కార్పొరేట్లకు దోచిపెడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ నాయకులకు దమ్ము, ధైర్యం ఉంటే కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులను తీసుకురావాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, మద్దూరు దూల్మిట్ట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి, చొప్పరి వరలక్ష్మి సాగర్, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శులు బర్మా రాజమల్లయ్య, గూళ్ల ఆనందం వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీలు బీఆర్ఎస్ మండల నాయకులు మహిళలు పాల్గొన్నారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన ఉపన్యాస పెయింటింగ్ పోటీలు



నవతెలంగాణ-మద్దూరు

మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ శ్వేత ఆదేశాల మేరకు మద్దూరు మండల కేంద్రంలో వ్యాసరచన ఉపన్యాస పెయింటింగ్ పోటీలు నిర్వహించినట్లు ఎస్సై నారాయణ శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 18 సంవత్సరాలలోపు బాల బాలికలకు వ్యాసరచన, ఉపన్యాసం, పెయింటింగ్ పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మొగుళ్ళ నరసింహారెడ్డి, ఏఎస్ఐ జగదీశ్వర్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును పరిశీలించిన ఎంపీడీవో



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం జేపీ తాండ గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్ శుక్రవారం పరిశీలించారు. మూడు రోజులపాటు కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న బృందానికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్షపతి నాయక్, ఉప సర్పంచ్ ఆంజనేయులు, వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం,జీఎన్ఎం అంగన్వాడి టీచర్, వైద్య అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపూర్‌లో కంటి వెలుగు శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఎంపీపీ నిర్మల జెడ్పీటీసీ కనగండ్ల కవిత, ఎంపీటీసీ ముక్కీస పద్మ, ఇంచార్జ్ సర్పంచ్ ముక్కీస తిరుపతి రెడ్డిలతో కలిసి కంటివెలుగు శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు నిర్వహించుకోవాలని ఎంపీడీఓ రాము గ్రామస్తులకు సూచించారు.ఎఎంసీ చైర్మన్ రాజయ్య, మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, వార్డ్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకుడు ముక్కీస రాజిరెడ్డి, వైద్య బృందం, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు హజరయ్యారు.

యూత్ కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు



నవతెలంగాణ-చిన్నకోడూరు

సిద్దిపేట నియోజకవర్గంలో ఎన్ని అవినీతి అక్రమాలు జరుగుతున్నాయో ఒక శ్వేత పత్రం త్వరలో విడుదల చేస్తామని యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం మంత్రి హరీశ్‌రావు పర్యటన నేపథ్యంలో యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్‌ను శుక్రవారం వేకువజామున ముందస్తుగా అరెస్ట్ చేసి చిన్నకోడూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా అజ్జు యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు చేసిన అక్రమాలు, భూదందాలు, భూకబ్జాలు గ్రామంలో ఉన్న సమస్యలు ఎక్కడ బయటపడతాయోనని భయపడి పోలీస్‌లతో అరెస్ట్ చేయిచడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సిద్దిపేట నియోజకవర్గంలో ఎన్ని అవినీతి అక్రమాలు జరుగుతున్నాయో ఒక శ్వేత పత్రం ద్వారా త్వరలో విడుదల చేస్తామని, కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం, ప్రజల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. శనిగరం చెరువు బ్యాక్ వాటర్ ద్వారా గ్రామ ప్రజల వ్యవసాయ పొలాలు ముంపునకు గురవుతున్నాయని, కావునవారం దరికీ ఎక్ పసల్ పంట కింద నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

గ్రామాభివృద్ధికి విరాళం అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని నర్సన్నపేట గ్రామ పంచాయతీ స్థలం కోసం జైస్ వేర్ హౌజింగ్ చైర్మెన్ కల్లెపు నవీన్ రావు చెప్యాల రాజేశ్వరరావు (రాజురావు)లు రూ. లక్ష విరాళం గ్రామ సర్పంచ్ కానుగంటి మాధవి రాజిరెడ్డికి, గ్రామస్థులకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రాజేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్వేత,నాయకులు బిబిఆర్, రాంరెడ్డి, మహిపాల్ రెడ్డి,నర్సింలు యాదవ్,తదితరులున్నారు.

గర్భవతులకు న్యూట్రేషన్ కిట్ల అందజేత

రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్‌రెడ్డి

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్) : గర్భిణులు బాలింతలు ఆరోగ్యంగా ఉండాలని వారి కోసం సీఎం కేసీఆర్ న్యూట్రేషన్ కిట్లను అందజేస్తున్నట్టు రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్, గ్రామ సర్పంచ్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మనోహరాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ వద్ద గర్భిణులకు న్యూట్రేషన్ కిట్లను సర్పంచ్ మహిపాల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డలు కూడా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. వారి కోసం న్యూట్రేషన్ కిట్లను అందజేస్తున్నట్టు వాటిని ఉపయోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సి డాక్టర్ ఆనంద్, మాజీ ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, డాక్టర్ స్వప్న, వార్డు సభ్యులు మధుశ్రీ శోభన్‌రాజ్‌గౌడ్, లాయిక్, ఆత్మా కమిటీ డైరెక్టర్ రేణుకా మహేందర్, మహిపాల్‌రెడ్డి, మల్లేష్, భాస్కర్‌రెడ్డి, నితిన్‌రెడ్డిలతో పాటు అధిక సంఖ్యలో మహిళలు, నాయకులు పాల్గొన్నారు.



మంత్రి హరీశ్ రావుచే రచయిత లాల్ బహదూర్ శాస్త్రికి సన్మానం



నవతెలంగాణ-సిద్దిపేట : చిన్నకోడూరు మండలం చౌడారం గ్రామానికి చెందిన కవి, రచయిత, యువ పరిశోధకుడు లాల్ బహదూర్ శాస్త్రిని మంత్రి హరీశ్ రావు సన్మానించారు. ఆంధ్ర సరస్వత పరిషత్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో వెలువడ్డ సిద్దిపేట జిల్లా సమగ్ర స్వరూపం" గ్రంథ ఆవిష్కరణ మహోత్సవంలో విపంచిలో జరిగింది. జిల్లాకు సంబంధించిన భౌగోళిక, ఆర్థిక ,సామాజిక సాహిత్య రాజకీయ, కళ తదితర అంశాలపై సమగ్ర వ్యాసా లను పలు పత్రికల్లో, గ్రంథాల్లో వెలువరించిన శాస్త్రిని తెలంగాణ సరస్వతి పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య, సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు డాక్టర్ నందిని సిద్దారెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి దేశపతి శ్రీనివాస్, జిల్లా కోర్ కమిటీ కన్వీనర్ కొండి మల్లారెడ్డిలు అభినందనలు తెలియజేశారు. ఎంతో గొప్ప ఘనమైన చరిత్ర ఉన్న సిద్దిపేట జిల్లా సమగ్ర సాహిత్య స్వరూపం బృహత్ గ్రంథంలో తనకు అవకాశం కల్పించిన పెద్దలందరికీ శాస్త్రి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు .

పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట

గత నాలుగు సంవత్సరాలకొకసారి అమలు చేయాల్సిన పీఆర్‌సీని ప్రభుత్వం, యాజమాన్యం అమలు చేయకుండా తమను నిర్లక్ష్యానికి గురి చేస్తుందని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ భద్రయ్య, కన్వీనర్ గంగాధర్, జాయింట్ సెక్రెటరీ చంద్రారెడ్డిలు అన్నారు. పవర్ జేఏసీ పిలుపులో భాగంగా శుక్రవారం సిద్దిపేట సర్కిల్ ఆఫీస్ ముందు విద్యుత్ ఉద్యోగులందరూ భోజన సమయంలో నిరసన తెలిపారు. అనంతరం విద్యుత్ ఇంచార్జ్ ఎస్ఇ మహేష్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హుస్సేన్, పండరి, బాలకిషన్, స్వామి దాసు, శ్రీధర్ రెడ్డి, కాజా, లిమేశ్, చంద్రము, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోటీలు

నవతెలంగాణ-నంగునూరు



మార్చి 8న అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని పోలీసు కమిషనర్ శ్వేత ఆదేశాల మేరకు రాజ గోపాల్ పేట యస్సై మహిపాల్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నంగునూరు ఉన్నత పాఠశాలలో మండలంలోని 18 సంవత్సరాల లోపు బాలబాలికలకు వ్యాస రచన, ఉపన్యాస, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. మండల పరిధిలోని రాజగోపాల్ పేట పాలిటెక్నిక్ కళాశాల, మోడల్ స్కూల్ అక్కెనపల్లితో పాటు వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థులు మొత్తం 220 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను ఈ నెల 6న జిల్లా స్థాయి పోటీలో పాల్గొంటారని సిద్దిపేట మహిళా ఇన్స్పెక్టర్ ఏబి దుర్గ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ టౌన్ ఎస్ఐ కొమురయ్య, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డి. రవీంద్ర రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో వర్గపోరు

- గ్యాస్ ధర్నాతో బయటపడిన వర్గాలు
- హాజరుకాని పార్టీ ముఖ్యనాయకులు

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

బీఆర్ఎస్ పార్టీలో వర్గపోరు అధికంగా తయారైంది. పార్టీలో ముఖ్య నాయకుల మధ్య వర్గాలు ఏర్పడడంతో ఒక నాయకుడు వస్తే మరో నాయకుని వర్గం హాజరుకాని పరిస్థితి నెలకొంటోంది. ఒక వైపు రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్, రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్, తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్‌గౌడ్ నాయకుల మధ్య సఖ్యత లేకపోవడంతో వర్గాలుగా ఏర్పడుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజక వర్గంలోనే నాయకుల మధ్య సఖ్యత లేకపోవడంతో పార్టీలోని నాయకులు ఎటువైపు వెళ్లాలో అర్థం కాని పరిస్థితి నెలకొంటుంది. కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలకు నిరసనగా చేపట్టాల్సిన ధర్నాకు నాయకులంతా ఏకతాటిపై ఉండి ధర్నాను కొనసాగించాల్సిన పరిస్థితిలో ధర్నాకు ముఖ్య నాయకులు గైర్హాజరు కావడంతో నాయకుల మధ్య వర్గాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో నాయకుల మధ్య వర్గపోరు ఎక్కువైందనే చెప్పాలి. పెరిగిన వంట గ్యాస్ ధరలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుతో శుక్రవారం ఇరు మండలాల నాయకులతో తూప్రాన్ మండలంలోని జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. గురువారం రోజే రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా ఉంటుందని మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సతీష్‌చారి సమాచారం ఇచ్చారు. దాంతో పార్టీ నాయకులు పూర్తి స్థాయిలో హాజరు కావాలని చెప్పినప్పటికి ధర్నాకు ముఖ్య నాయకులు మాత్రం హాజరుకాలేదు. జెడ్పీ చైర్ పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్‌తో పాటు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్‌గౌడ్, తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షులు బాబుల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ సురేందర్‌రెడ్డి, మనోహరాబాద్ మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డిలతో పాటు ఇరు మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, పార్టీ ముఖ్యనాయకులు మాత్రం ధర్నాకు దూరంగా ఉన్నారు. దాంతో పార్టీ నాయకులు మధ్య వర్గాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. మరి కొందరు నాయకులు తమకు సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, దాంతోనే తాము ధర్నాకు దూరంగా ఉంటున్నట్టు తెలిసింది. ధర్నాకు కేవలం వంటేరు ప్రతాప్‌రెడ్డికి సంబంధించిన నాయకులకే సమాచారం ఇవ్వడం, ముందు నుంచి పార్టీలో ఉన్న నాయకులకు సమాచారం ఇవ్వకపోవడంతోనే ధర్నా కార్యక్రమానికి గైర్హాజరైనట్టు తెలుస్తుంది. ఏదిఏమైనా బీఆర్ఎస్ పార్టీలో సమన్వయం చేయకపోవడంతో పార్టీ నాయకులు ఎవరికి వారే అన్న చందంగా తయారైందనే చెప్పాలి.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద భగవత్ యూత్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగా రెడ్డి, స్థానిక ఎస్సై కృష్ణమూర్తి, ఎంపీపీ బాలేశం గౌడ్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ యూత్ సభ్యులు నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ని స్ఫూర్తిగా తీసుకొని అతని అడుగుజాడల్లో యువత నడవాలన్నారు. విగ్రహ దాత ములుగు ఆత్మ కమిటీగుండా రంగారెడ్డి, విగ్రహ గద్దె నిర్మించు దాత టిఆర్ఎస్ మాజీ గ్రామ అధ్యక్షులు కొంపల్లి శ్రీనివాస్, సిమెంటు స్టీల్ టైల్స్ నాచారం టెంపుల్ డైరెక్టర్ బుద్ధ నాగరాజు, విగ్రహానికి స్టీల్ మెట్ల దాత సర్పంచ్ కొత్త లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, నిర్వాహకులు కొండపోచమ్మ డైరెక్టర్ దాచారం కనకయ్య నాయకులు తమకు సహకరించినందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గౌడ్, గజ్వేల్ ఏఎంసి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాచముల్ల ఉపేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ బింగి మల్లేశం, కో- ఆప్షన్ సభ్యులు ఎక్బాల్, ఎంపీటీసీ కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యూత్ విభాగం అధ్యక్షులు ఆలేటి సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొంపల్లి కరుణాకర్, వార్డ్ మెంబర్లు, కొంపల్లి మహేష్, మచ్చ గణేష్, బుద్ధ చిన్న సత్యం, ధనంజయ, పుల్లూరి వెంకటేశం, శివాజీ యూత్ సభ్యులు, భగత్ యూత్ సభ్యుల అధ్యక్షులు ప్రవీణ్ అరవింద్, శివకుమార్ , వంశీ,స్వామి, సాయికిరణ్, సాయి తేజ, వై రాజు, శేఖర్, చరణ్, గిరి,అభిలాష్ ,రాజ్ కుమార్,మధు, శేఖర్, భాస్కర్, వెంకటేష్, హరి,శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం యాసంగి సాగులో 54 లక్షల ఎకరాల నాట్లు పూర్తి

మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-జగదేవ్ పూర్

తెలంగాణ రాష్ట్రంలో భూమికి బరువయ్యేంత పంట పండుతున్నది. యాసంగిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 16 లక్షల ఎకరాలలో వరి సాగుచేస్తే, తెలంగాణ రాష్ట్రంలో 54 లక్షల ఎకరాలలో వరి సాగు చేశామని మంత్రి హరీశ్ రావు తెలిపారు. తెలంగాణ ప్రజలు జొన్న, గట్క మక్క గట్క తప్ప ఏమీ తినలేదని, ఇవాళ తన వళ్ళ అన్నం తింటున్నారని టీడీపీ చంద్రబాబు చెప్పడం విడ్డురంగా ఉన్నదని రాష్ట్ర మంత్రి హరీశ్ విమర్శించారు. జగదేవపూర్ మండల కేంద్రంలో బస్టాండులో ఆవరణలో శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా జగదేవపూర్ సర్పంచ్ ఫోరమ్ మండల అధ్యక్షుడు, చాట్లపల్లి సర్పంచ్-రాచర్ల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి గ్రేస్ బాల్-క్రికెట్ టోర్నమెంట్ విజేత, రన్నరప్‌లకు మంత్రి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ జన్మదినం పురస్కరించుకుని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన రాచర్ల రమేశ్ ను అభినందించారు. కేసీఆర్ కారణజన్ముడని, చరిత్రను తిరగ రాశారని, కేసీఆర్ లేకపోతే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కొండపోచమ్మ మల్లన్న సాగర్ లకు నీళ్లు వచ్చేవి కావని వివరించారు. ఈ మేరకు విజేత ఉప్పల్ టీమ్, రన్నరప్ జగదేవ్ పూర్ టీమ్ కు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మంత్రి వెంట ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక-పర్యాటక సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపిపి బాలేశం గౌడ్ ఆత్మకమిటి చైర్మెన్ రంగారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు, ఉపసర్పంచ్ మల్లేశం, మండల కోఆప్షన్ సభ్యులు ఎక్బల్, ఎంపిటిసి ఫోరమ్ మండల అధ్యక్షుడు కావ్వాడర్గయ్య, సర్పంచ్‌లు చంద్రశేఖర్, భిక్షపతి, కుమార్, కల్పనస్వామి, లవన్యమల్లేషం, మాజీ సర్పంచ్ కర్ణాకర్, నాయకులు కనకయ్య, మహేష్ ,సత్యం, గణేష్,ఇతర మండల ప్రజాప్రతినిధులు క్రీడాకారులు స్థానిక యువకులు ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద వదువుకు పుస్తెమట్టెలు



నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల పరిధిలోని ఫైజాబాద్ గ్రామానికి చెందిన శాతరి నాగయ్య, చంద్రకళ దంపతుల కూతురు సుచిత్ర వివాహానికి ఫైజాబాద్ గ్రామానికి చెందిన బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి టేకుల భాస్కర్ రెడ్డి తన స్వంత డబ్బులతో పుస్తెమట్టెలను అందించి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా చిలిపిచేడ్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల పెండ్లిళ్లకు తప్పకుండ సహకారం అందిస్తానన్నారు.

సామాన్యులకు గుదిబండగా బీజేపీ ప్రభుత్వం

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకట రెడ్డి అగ్రహం



నవతెలంగాణ-బెజ్జంకి : కార్పొరేట్ సంస్థల యాజమాన్యాలకు కొమ్ముకాసేల వ్యవహరిస్తూ శ్రమపై ఆధారపడి జీవనం సాగించే పేద, మధ్య తరగతి ప్రజల నిత్యావసరాలపై ధరలు పెంచి సామాన్యుల జీవనానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గుదిబండగా మారిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోతిరెడ్డి వెంకట రెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకట రెడ్డి మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తా లన్నారు. ధరల పెరుగుదలతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని వెంటనే పెంచిన నిత్యావసర ధరలను తగ్గించాలని సీపీఐ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు ధర్మారెడ్డి, శ్రావణ్,మహేశ్,బాలమల్లు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్న పేట మండలం కుందన్ వానిపల్లి గ్రామంలో అక్కన్నపేట బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు చిట్యాల సంపత్ కుమార్తె మొదటి పుట్టిన రోజు వేడుకలకు సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బొమ్మగాని రాజేశం, రామవరం ఎంపిటిసి లింగాల శ్రీనివాస్, గొల్లపల్లి సర్పంచ్ సంపత్, కుందన్ వానిపల్లి సర్పంచ్ దినేష్ రెడ్డి, గండిపల్లి ఎంపీటీసీ ప్రమీల సోమన్న, అక్కన్నపేట బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ లింగాల చందు, రిపోర్టర్లు కుమారస్వామి, మోహన్ బాబు, ప్రవీణ్ పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరైన చింతా ప్రభాకర్



నవతెలంగాణ- సదాశివపేట

శుక్రవారం నాడు కంబాలపల్లి సర్పంచ్ శ్రీహరి పెళ్లిలో పాల్గొన్న రాష్ట్ర గౌరవ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ చింత ప్రభాకర్ గారు,సదాశివపేట మాజీ ఎంపీపీ శ్రీమతి పెద్ద గొల్ల మల్లమ్మ గారైన మనవడు ప్రస్తుత మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు గారి అన్న కుమారుడైన ప్రస్తుత కంబాలపల్లి సర్పంచ్ పెద్ద గొల్ల శ్రీహరి, కరుణ శ్రీ పెళ్లిలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ జిల్లా పార్టీ అధ్యక్షులు చింత ప్రభాకర్ గారు. పట్టణ అధ్యక్షులు చిల్ల మల్లన్న, కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, పులిమామిడి రాజు, కోడూరు అంజన్న, పిల్లిగుండ్ల వీరేశం, ఎంపీటీసీలు అల్లం లలిత, సున్నిత సుధాకర్, సంతోష్ గౌడ్, సర్పంచులు అరిపోద్దిన్, శ్రీనివాస్, కుందేనా రాజు, లక్ష్మారెడ్డి,నవీన్ కుమార్, కృష్ణ,శేఖర్, సలావుద్దీన్, మధు, సంగమేశ్వర్అ,మరేందర్ రెడ్డి,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాలలో జెడ్పీటీసీ



నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్ మండలంలోని ఖానాపూర్ కె గ్రామ పంచాయతీ కార్యదర్శి కుమార్తె మొదటి పుట్టినరోజు కార్యక్రమానికి కల్హేర్ జెడ్పీటీసీ నరసింహారెడ్డి గ్రామ సర్పంచ్ కవిత గోపాల్ రెడ్డి తో కలిసి హాజరై చిన్నారిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కల్హేర్ మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన మల్డ్డి అశోక్ కుమార్తె వివాహం మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలంలోని ఉత్తులూరు గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. తర్వాత నిజాంపేట్ మండలంలోని ఈదుల తండాలో దుర్గ భవాని మాత గుడిలో పూజ నిర్వహించారు. ప్యాక్స్ సెక్రటరీ మాసంపల్లి బాబు. శ్రీకాంత్. పండరి. శివరాం. గోపాల్. హనుమాన్లు. కిష్టయ్య. రవి. సాయిలు. రాజు పాల్గొన్నారు.

ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ-న్యాలకల్

బీఆర్ఎస్ నాయకుడు పడకంటి వెంకట్ మాతృమూర్తి న్యాల్కల్ ఎంపీటీసీ పడకంటి సంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న వెంకట్ ఇంటికి వెళ్లి కుటుంబాన్ని జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్‌రావ్ పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్, బీఆర్ఎస్ నాయకులు నిరంజన్‌రెడ్డి, ముంగి సయ్యద్ షకీల్, శ్రీనివాస్, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

మహిళ ఆత్మహత్యా యత్నం



నవ తెలంగాణ- గజ్వేల్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల జాబితాలో తన పేరు లేదని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో నిరుపేద కుటుంబానికి మహిళ ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం జరిగింది. గజ్వేల్ మున్సిపల్ కార్యాలయం శుక్రవారం ఉదయం రెండోసారి జాబితాను ప్రదర్శించారు. ఆ జాబితాలో తమ పేరు లేదని మనస్థాపానికి గురైన మంజుల ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యా యత్నం చేసింది. గమనించిన కుటుంబీకులు, వార్డు కౌన్సిలర్ రహీం, 11వ వార్డు కౌన్సిలర్ చందన రవి ఆమెను ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

గృహప్రవేశ వేడుకలో ఎమ్మెల్యే మాణిక్ రావు



నవ తెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మామిడిగి గ్రామ ఉపసర్పంచ్ శరణయ్య స్వామి శుక్రవారం జహీరాబాద్‌లోని నూతన గృహ ప్రవేశ ఫంక్షన్‌కు ఎమ్మెల్యే కె.మాణిక్ రావు హాజరయ్యారు. ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఇజ్రాయిల్ బాబీ, మాదయ్య స్వామి తదితరులు ఉన్నారు.

గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి







ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి





నవతెలంగాణ-పటాన్‌చెరు

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ పరుస్తూ పేదలను పాతాళానికి నొక్కేస్తున్నాడని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి విమర్శించారు. పెంచిన వంట గ్యాస్ ధరను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీఎం కేసీఆర్ పిలుపు మేరకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు 150 శాతం గ్యాస్ ధరలను పెంచిన ఘనత ప్రధాని మోడీకే దక్కిందన్నారు. కార్పోరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ పరుస్తూ పేదల పాలిట పెనుభూతంగా మారిందని దుయ్యబట్టారు. చమురు ధరల విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల మూలంగా ప్రజలు చివరకు మళ్లీ కట్టెల పొయ్యి పై వంటలు చేసుకునే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయన్నారు. సామాన్యుడు బతకలేని పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రధాని మోడీని గద్దె దించే వరకు పోరాటం సాగుతూనే ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి.

నవతెలంగాణ-పుల్కల్: ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా గ్యాస్ ధరలు పెంచడంతో సామాన్య ప్రజలపై మోయలేని భారం పడిందని అధికార పార్టీ నాయకులు తెలిపారు. శుక్రవారం పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో అధికార పార్టీ నాయకులు గ్యాస్ సిలిండర్లతో రోడ్లపై నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రాబోయే ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు యువజన సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు

నవ తెలంగాణ-నారాయణఖేడ్: కేంద్ర బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, మోడీ ప్రభుత్వ ఆ సమయంలో అచ్చేదినాలు వస్తాయని చెప్పి సచ్చేదినాలు తెచ్చారని సిపిఎం ఏరియా కన్వీనర్ చిరంజీవి శుక్రవారం సిపిఎం కాలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పారు మాట్లాడరు . గృహ అవసర వంట గ్యాస్ సిలిండర్ ధర మళ్లీ రూ.50, 19 కిలోల కమర్షియల్ సిలిండర్ పై రూ. 350.50 పెంచి సామాన్యులపై మరోసారి కేంద్ర బీజేపీ ప్రభుత్వం భారం మోపిందని, వెంటనే పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్రం అన్ని రకాల ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తోందన్నారు. ఇది బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనమని విమర్శించారు. ఒకపక్క నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని , పిల్లల ఫీజులు, హాస్పిటల్ ఖర్చులు, బీజేపీ ప్రభుత్వ హయాంలో దారుణంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తోందని విమ ర్శించారు. కార్పొరేట్ కంపెనీల మోజులో పడి బీజేపీ ప్రభుత్వం గతంలో గ్యాస్ పై ఇచ్చిన సబ్సిడీ ని పూర్తిగా ఎత్తివేసిందన్నారు. ధరలు తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేదంటే సీపీఐ (ఎం)తోపాటు ఇతర ప్రజా సంఘాలు, పార్టీలను కలుపు కొని ఉద్యమిస్తామని హెచ్చరించారు.

నవతెలంగాణ జోగిపేట : కేంద్రం ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ సిలిండర్ ధరలకు వ్యతిరేకంగా జోగిపేట్ హనుమాన్ చౌరస్తాలో శుక్రవారం ఆందోల్ ఎమ్యెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో ధర్నా, రోడ్డుపై కట్టెల పొయ్యి పెట్టి చాయి చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం వంటే గ్యాస్ పై అనేక దఫాలుగా ధరలను పెంచుతూ ప్రజలను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మఠం బిక్షపతి, మాజీ మార్కెట్ చైర్మన్లు నారాయణ, మల్లికార్జున్, నాగభూషణం, జోగిపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, పుల్కల్ మండల పార్టీ అధ్యక్షులు విజయకుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ యాదగిరి రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు లింగాగౌడ్, నరసింహారెడ్డి, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కృష్ణ గౌడ్, మండల రైతు సంఘం అధ్యక్షులు అశోక్, కోఆప్షన్ నెంబర్ ఫైజాల్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు సార శ్రీధర్, నాయకులు వెంకటేశం, శంకర్, మహేష్, సత్యం, అనిల్ రెడ్డి, లక్ష్మణ్, కాజా పాషా, అర్పత్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-న్యా ల్ కల్: గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు.

కార్యక్రమంలో న్యాల్ కల్ మండలం సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రవి కుమార్ న్యాల్కల్ సర్పంచ్ శివశంకర స్వామి మారుతి యాదవ్ సర్పంచ్ మహిపాల్, మండల నాయకులు బస్వరజ్ పాటిల్, పాండు రంగ పాటిల్ భుంరెడ్డి, సయ్యద్ షకీల్, ప్రవీణ, నిరంజన్ రెడ్డి, శ్రీపతి, గౌస్, ఇమ్రాన్, ప్రవీణ, సంజీవ్, ఖలీల్, శ్రీనివాస్, షబ్బీర్ ఖాన్, మచందర్, మొహమ్మద్ వసీమ్, ఉమేష్ పాటిల్, సంగమేష్, శివరాజ్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు

దుబ్బాక అభివృద్ధి కొత్త ప్రభాకర్ రెడ్డితోనే సాధ్యం



నవతెలంగాణ-తొగుట

దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమం కోసం మెదక్ ఎంపీ,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని మం డల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య లు పేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని వెంకట రావు పేటలో మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షు లు కంకణాల నర్సింలుతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాది క్రితమే దుబ్బాక నియోజకవర్గం లోని రోడ్ల మరమ్మతుల కోసం సీఎం కేసీ ఆర్,మంత్రి హరీష్ రావు సహకారంతో పంచాయ తీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం కోసం ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి నిధులు మంజూరు చేయిం చారన్నారని తెలిపారు.పంచాయతీ రాజ్ రోడ్ల రెన్యువల్ల కోసం రూ 40 కోట్లు మంజూరు కాగా తొగుట మండలానికి రూ.10 కోట్లు కేటాయించా రని అన్నారు.మెట్టు న్నుండి వెంకట్రావుపేట వరకు రోడ్డు నిర్మాణం కోసం రూ.4 కోట్లు,మెట్టు నుండి అల్వాల్ వరకు రూ 18 కోట్లు,వాగు గడ్డ నుండి చందాపూర్ మీదుగా కొల్గుర్ క్రాస్ రోడ్ వరకు రూ.4 కోట్లు మంజూరు చేశారని హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ లో సీఎం కేసీఆర్ నాయకత్వం లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, ప్రభుత్వం ద్వారానే నిధులు మంజూరు అవుతా యన్న విషయం బీజేపీ నాయకులు మరిచి పోవ ద్దన్నారు. ఎక్కడ పనులు ప్రారంభం అయి తే అక్కడికి వెళ్లి మా ఎమ్మెల్యే చేయడం మూలం గానే మంజూరు అయ్యాయని బిజెపి నాయకులు చెప్పుకోవడం సరైన పద్ధతి కాదన్నారు.మీరు మంజూరు చేయిస్తే మంజూరు తాలూకా ప్రోసైడిం గ్ తీసుకురావాలని సవాల్ విసిరారు.బిజెపి నాయ కులు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.మల్లన్న సాగర్ నిర్మాణం కొన సాగుతున్న సందర్భంలో రోడ్లు వేస్తే దెబ్బతింటా యన్న కారణంతోనే రోడ్లను రిపేర్ చేయలేదన్నా రు.ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావడంతో నిధులు మంజూరు చేయించిన విషయం గుర్తించాలని సూచించారు. చందాపూర్ సర్పంచ్ బొడ్డు నర్సింలు, రైతు బంధు గ్రామ అధ్యక్షులు బండారు స్వామి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈదుగాళ్ళ పర్శరాము లు,నాయకులు గంగోళ్ల కనకయ్య,ఎర్రోళ్ల అర్జున్, నారాయణ,భిక్షపతి,మధు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లను అభివృద్ధి చేయిస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



నవతెలంగాణ-తొగుట

ఉప ఎన్నికల్లో గెలుపొందిన రెండేండ్లలో నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే కు కృతజ్ఞతల ని బీజేపీ మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం అన్నారు.శుక్రవారం మెట్టు వద్ద బిటి రోడ్ వేస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్టు ఉజ్వల స్కూల్ నుండి ఎల్లారెడ్డిపేట, తుక్కాపూర్, తొగుట, రాంపూర్, వాగ్గడ్డ, చందాపూర్ మీదుగా గజ్వేల్ కు వెళ్లే రోడ్డు పనులను ప్రారంభించడం గొప్ప విష యం అన్నారు.దుబ్బాక ఎమ్మెల్యేనాలుగున్నర కోట్లతో 13 కిలోమీటర్లు రోడ్డును వేయిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గతంలో టిఆర్ఎస్,నేటి బీఆర్ఎస్ 9 సంవత్సరాల నుండి అధికారంలో ఉండి తట్టెడు మట్టి పోయాలేదని ఆరోపించారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభు త్వం దుబ్బాక ఎమ్మెల్యే గెలిసి రెండు సంవత్సరా లు అవుతుందని గుర్తు చేశారు.సిద్దిపేట, సిరిసిల్లా, గజ్వేల్ లాగా మాకు రోడ్లు కావాలని, దుబ్బాక నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కావాలని అసెంబ్లీలో అడిగి ప్రభుత్వం మెడల్ వంచి అభివృ ద్ధి చేయిస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్యే దుబ్బాక నియోజకవర్గాన్ని అద్దంలా తయారు చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు మేమే ప్రొసీడింగ్లు ఇచ్చా మని చెప్పుకుంటారని ఆరోపించారు.తొమ్మిదేళ్ల పాలనలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు.మీరెందుకు నియోజకవ ర్గాన్ని అభివృద్ధి చేయలేదో మీకు తెల్వదా అన్నారు.ఏది ఏమైనా దుబ్బాక నియోజకవర్గంలో తొగు ట మండలంలో వెంకట్రావు పేట నుండి సూరంపల్లి వరకు,తడకపల్లి నుండి బండారుపల్లి, పెద్ద మాసా న్ పల్లి, ఎల్లారెడ్డిపేట మీదుగా రోడ్లను ప్రారంభిం చడం గొప్ప విషయం అన్నారు. తొగుట మండలం లో అన్ని రోడ్లు పూర్తి చేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే ఉప ఎన్నికల్లో హామీ ఇచ్చారని అన్నారు.నియో జకవర్గంలో ప్రతి రోడ్డు అద్దంలా మెరవాలని ఎమ్మె ల్యే కృషి చేస్తున్నారన్నారు.ఈ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సంఘం పిఆర్టీయు



నవతెలంగాణ-రాయపోల్

ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక సంఘం పిఆర్టియు అని పిఆర్టియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలంలో మహబూబ్ నగర్, హైదరాబాద్,రంగారెడ్డి టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎమ్మెల్సీ ఎన్నికలలో గుర్రం చెన్నకేశవ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. వేసవి సెలవులలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు జరుగుతాయని వీటితో పాటుగానే పండితులు, పీఈటీ పదోన్నతులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్లు వస్తాయని వివరించారు. ఉపాధ్యాయులందరూ గుర్రం చెన్నకేశవరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల అధ్యక్షులు బొల్లం రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి జి నాగరాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముత్యం రెడ్డి , సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి , మండల అసోసియేట్ అధ్యక్షులు తులసీదాసు పాల్గొన్నారు.

రాంరెడ్డిని పరామర్శించిన ఎంపీ



నవతెలంగాణ-తొగుట

అనారోగ్యంతో బాధపడుతున్న మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు చిలువేరి రాంరెడ్డిని సిద్దిపేటలో మెదక్ ఎంపీ, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. శుక్రవారం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గత కొద్ది రోజులుగా కిడ్నీ లో స్టోన్స్ రావడంతో రాంరెడ్డి అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న ఎంపీ ఆయనను పరామర్శించారు .మెరుగైన వైద్యం తీసుకోవాలని ఎంపీ సూచించారు. పరామర్శించిన వారిలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సీనియర్ నాయకులు కొత్త కిషన్ రెడ్డి, భీమసేన,కోఆప్షన్ సభ్యులు ఎండి కలీముద్దీన్, ఎల్లారెడ్డిపేట ఎంపీటీసీ వేల్పుల స్వామి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాయికుమార్ తదితరులు ఉన్నారు.

మంగోల్ పాఠశాలలో స్వయం పాలన



నవతెలంగాణ-కొండపాక

మంగోల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. డీఈవోగా భార్గవి, ఎంఈఓగా అభిలాష, ప్రధానోపాధ్యాయులుగా మహేష్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ శ్రీనివాసరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ్షమచంద్రం, ఉపాధ్యాయులు పర్యవేక్షించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

కళ్యాణ లక్ష్మి పేదలకు వరం



నవతెలంగాణ-ములుగు

కల్యాణ లక్ష్మి పేదలకు వరమని వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జాంగిర్ అన్నారు. శుక్రవారం మామిడాల గ్రామంలో ఐదుగురు ఆడబిడ్డల తల్లులకు కల్యాణ లక్ష్మి చెక్కులను రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షులు జూపార్ పాషా, వంటిమామిడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోడూరు భూపాల్ రెడ్డి, ఎంపిటిసి లింగారెడ్డి రోటరీ క్లబ్ అధ్యక్షులు బాపురెడ్డి జెడ్పిటిసి జయం అర్జున్ గౌడ్‌తో కలిసి అందజేశారు. వారు మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి పేదింటి ఆడపిల్లలకు వరంలా మారిందని కేసీఆర్ ప్రవేశపెట్టే పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ఐలయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

పేద ప్రజల నడ్డీ విరుస్తున్న కేంద్రం
వంటావార్పు కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-కోహెడ

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, మండల నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటీఆర్ పిలుపు మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆదేశాలతో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజల నడ్డీ విరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెంచిన గ్యాస్ ధరలతో సామాన్య ప్రజలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో బిజెపి పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని విమర్శించారు. వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య,



ఎంపీటీసీ కుమారస్వామి, జిల్లా అడవి పరిరక్షణ కమిటీ సభ్యులు అబ్దుల్ రహీం, యూత్ అధ్యక్షుడు జాలిగాం శంకర్, మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, మహిళ నాయకులు, యూత్ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నిర్మూలనకే కంటి వెలుగు

నవతెలంగాణ-రాయపోల్

అంధత్వ నిర్మూలనకే కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు ప్రారంభించారని జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, ఏఎంసి చైర్ పర్సన్ ఇప్ప లక్ష్మి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం రామారం గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మెరుగైన కంటి చూపు ఉండాలనే ఉద్దేశంతో ఉచితంగా గ్రామాలలో శిబిరాలు నిర్వహించి కంటి వెలుగు కార్యక్రమంలో కళ్లద్దాలు మందులు అందించడం జరుగుతుందన్నారు. సమస్య ఎక్కువ ఉన్నవారిని జిల్లా ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. దేశంలోనే ఆరోగ్య సూచీలో తెలంగాణ రాష్ట్రం మూడవస్థానంలో ఉందని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన వైద్య సౌకర్యాలను ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పల్లె వెలుగు కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాలలో చేపట్టడం జరుగుతుందని, 18 సంవత్సరాలు పైబడి వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కంటి



వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య,సర్పంచ్ సరోజన హన్మంత్, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి,డా. మహా రాజు, వార్డు సభ్యులు నాగులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను విమర్శించడం హేయమైన చర్య

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాటలు వెనక్కి తీసుకోవాలి
విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి

నవతెలంగాణ-కోహెడ

హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను హేయమైన చర్యేనని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, ఫ్యాక్స్ ఛైర్మన్ పెర్యాల దెవేందర్‌రావు, ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2007 కాంగ్రెస్ పాలనలో 1.6 టీఎంసీలు ఉన్న గౌరవెల్లి ప్రాజెక్టును 2015లో ముఖ్యమంత్రి కెసీఆర్ 8.5 టీఎంసీల ప్రాజెక్ట్‌గా రూపొందించారన్నారు. సీఎం కెసీఆర్, మంత్రి హరీశ్‌రావు పాలనలో గౌరవెల్లి ప్రాజెక్ట్ సుమారు పూర్తయ్యే వరకు వచ్చిందని దీంతో లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ గురించి మాట్లాడకుండా కేవలం 1.5 టీఎంసీల సామర్థ్యం ఉన్న గండిపెల్లి ప్రాజెక్ట్ గురించి మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. ఇప్పటికైన టీపీసీసీ అధ్యక్షుడు



రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, ఎంపీటీసీ కుమారస్వామి, జిల్లా అడవి పరిరక్షణ కమిటీ సభ్యులు అబ్దుల్ రహీం, యూత్ అధ్యక్షుడు జాలిగాం శంకర్, మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, పోలవేని కుమారస్వామి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, మహిళ నాయకులు, యూత్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

తెలంగాణ విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డిమాండ్
జిల్లా అధ్యక్షులు ఏల శ్రీనివాస్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ట్రాన్స్ఫార్మర్ రిపేర్ కార్మికులకు ఉద్యోగ భద్రత కనీస వేతనాలు కల్పించాలని విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్లా శ్రీనివాస్ డిమాండ్ చేశారు శుక్రవారం జిల్లా కలెక్టర్ విద్యుత్ ఎస్.ఈ లను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ట్రాన్స్ఫార్మర్ రిపేర్లు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. ప్రభుత్వం గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్, విద్యుత్ ఎస్ఈ కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పించా మన్నారు. తెలంగాణ వచ్చాక ప్రతి ఉద్యోగికి న్యాయం జరిగిందని తమను ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమన్నారు. కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ కట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు కాంట్రాక్టర్ వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని వెంటనే ప్రభుత్వం గుర్తించి పిఎఫ్ ఈఎస్ఐలు అమలు చేస్తూ



ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు భగవాన్, సంజీవ్, నర్సింలు, ఎల్లం, రాజు, ఎండి బాబా, శ్రీకాంత్, రషీద్ ఫాష, విటల్,తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం చేయాలంటే కళ్లలో నీళ్లు వచ్చేవి

మంత్రి హరీష్ రావు

నవతెలంగాణ-చిన్నకోడూరు

బీఆర్ఎస్ వచ్చాక పండిన పంట, ప్రతి గింజను కాంటాలు పెట్టి ధాన్యం కొనుగోళ్లు చేసిందని, ఆనాడు కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం చేయాలంటే రైతుల కళ్లలో కన్నీరు వచ్చేదని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రతి రైతు పొలానికి సాగు నీరు వచ్చిందని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చెర్లంకిరెడ్డిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభించారు. చెర్ల అంకిరెడ్డిపల్లి రాజీవ్ రహదారి నుంచి చెర్ల అంకిరెడ్డిపల్లి వరకూ రూ.61.80 లక్షలతో బీటీ రోడ్డు మరమ్మత్తు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తెలంగాణ క్రీడా ప్రాంగణం కోసం భూమిపూజ, పల్లె ప్రకృతి వనం ప్రారంభించారు. ఓపెన్ జిమ్, డంపింగ్ సెగ్రీ గేషన్ షెడ్, స్మశాన వాటిక-గ్రేవ్ యార్డు, శాలివాహన కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్ల నిర్మాణం, మిషన్ భగీరథ



- ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్, మహిళా మండలి, ఎస్సీ ఫంక్షన్ హాల్ కు శంకుస్థాపన చేశారు. నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించారు. అనంతరం మల్లన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇబ్రహీంనగర్ గ్రామంలో పలు అభివృద్ధి శంకుస్థాపన చేశారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద విఠలాపూర్ గ్రామానికి చెందిన అర్హులైన వారికి భూపట్టాలు పంపిణీ చేయడంతో పాటు చిన్నకోడూరు మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా జడ్పీ చెర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, ఎంపీపీ మాణిక్య రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల



అధ్యక్షులు కాముని శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కీసర పాపయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వనిత రవీందర్ రెడ్డి, గంగాపుర్ సొసైటీ చైర్మన్ ముల్కల కనకరాజు, అల్లిపూర్ సొసైటీ చైర్మన్ బొడిగెసదానందం, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, జిల్లా రైతుబంధు డైరెక్టర్ మేడికాయల వెంకటేష్, ఉమ్మడి మెదక్ జిల్లా గొల్ల కాపర సంఘ అధ్యక్షులు శ్రీహరి యాదవ్, ఏఎంసీ వైస్ చైర్మన్ కుంటయ్య గ్రామ సర్పంచ్ రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, కస్తూరి పల్లి సర్పంచ్ పోచబోయిన పద్మ స్వామి, ఇబ్రహీం నగర్ సర్పంచ్ నెమలి సుభాష్, ఎంపిటిసిలు గంగ సరిత పర్శములు, బండి పద్మ మల్లేశం, మందపల్లి జ్యోతి చంద్రం, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో రోబోలు మనుషుల్లా ఉండొచ్చు

నవ తెలంగాణ-పటాన్‌చెరు



నాల్గోతరం రోబోలు మానవ మానసిక శక్తితో సమానంగా రూపొందొచ్చని, అవి మేధోపరంగా బలీయులుగా మారే అవకాశం కూడా లేకపోలేదని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్వోటీ) అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య అభిప్రాయపడ్డారు. హైదరాబాద్లోని గీతమ్‌లో శుక్రవారం నిర్వహించిన 'రోబోటిక్స్ వర్క్ షాప్ రోబోటిక్స్ అటానమస్ వెహికల్ క్లబ్ (ఆర్వీ)లను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. మెకానికల్ ఇంజనీరింగ్, అడ్మిషన్ల విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ నలుమూల ఉన్న 15 పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన దాదాపు 180 మంది విద్యార్థులు పాల్గొన్నారు. భవిష్యత్తు విద్య నైపుణ్యాల ఆధారితంగా ఉంటుందని, అంతర్ విభాగ అవగాహనకు ప్రాముఖ్యత పెరుగుతుందని, పలువ్రాయండి అంశాలపై నిపుణత సాధించి వారే నిలబడగలిగేలా ఉంటుందని ప్రొఫెసర్ సీతారామయ్య చెప్పారు. తయారీ రంగం, ప్యాకేజింగ్, ఆయుధాలు, భద్రత, వినియోగదారు-పారిశ్రామిక వస్తువుల భారీ ఉత్పత్తి మొదలైన వాటిలో రోబోలను విస్తృతంగా వినియోగిస్తున్నారని ఆయన వివరించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు రాణించాలని ప్రొఫెసర్ సీతారామయ్య సూచించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి. శ్రీనివాస్ ఆ విభాగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజెప్పడంతో పాటు, అక్కడి మానవ-సాంకేతిక వనరులను విద్యార్థులు గరిష్ఠంగా సద్వినియోగం చేసుకోవాలని హితబోధ చేశారు. భవిష్యత్తు అంతా నైపుణ్యం ఆధారితంగా ఉంటుందని ప్రొఫెసర్ పి. ఈశ్వర్ చెప్పారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఏ. కిరణ్ కుమార్ వర్క్షాప్ లక్ష్యాలను వివరించారు. విద్యార్థి సమన్వయకర్తల వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. రోబోటిక్ కదలిక, దానిలోని వివిధ భాగాల ద్వారా మెకానిక్స్, ముఖ్యంగా రోబోట్ ఆర్మ్ గురించి వివిధ పాలిటెక్నిక్ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు తెలుసుకున్నారు. సీఎన్సీ లేత్, సీఎన్సీ మిల్లింగ్, త్రీడీ ప్రింటింగ్ వంటి పలు అంశాలపై ప్రాథమిక అవగాహన పెంచుకున్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ మద్దూరు



మండలంలోని రేబర్తి గ్రామంలోని బీరప్ప దేవాలయం వద్ద 10 లక్షల సిసి రోడ్డు పనులను ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందిస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని ఆయన అన్నారు ఏనాడు ప్రజలు గుర్తుకురాని కాంగ్రెస్ బిజెపి నాయకులకు ఎన్నికలు సమీపిస్తున్నాడంతో ఇప్పుడు గుర్తుకొస్తున్నారు అని ఆయన అన్నారు జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తన నిధులను బీరప్ప ఆలయానికి 10 లక్షల సిసి రోడ్లు కేటాయించడంతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ రేబర్తి పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి కాగిలాపూర్ సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి నాయకులు కమలాకర్ బాల్ రెడ్డి చంద్రమౌళి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్స వాన్ని ఘనంగా జరుపుకున్నారు.పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పి పలువురిచే శభాష్ అనిపించుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపా ధ్యాయుడు జక్క సత్యనారాయణ, ఎస్ఎంసి చైర్మన్ ఎండి పాషా, ఉపాధ్యాయులు ఎన్ శ్రీనివాస్,కె.మాధవి ల చేతుల మీదుగా బహుమతుల్ని అందజేశారు.శాంతి,రవళి,అంజలి,సిఆర్ పి టి.నవీన్ పలువురున్నారు.

ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలంలోని కొండం రాజ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాలలో పై తరగతి విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా ఎన్. రవితేజ, ఎంఈఓగా ఎస్. భరత్, ఉపాధ్యాయులుగా టి. శ్రీజ, వై. ప్రణీత్ రెడ్డి, సహస్ర వ్యవహరించారు.గ్రామ సర్పంచ్ నారోజు విజయలక్ష్మి బ్రహ్మచారి, ఎంపీటీసీ పబ్బతి ప్రియాంక రాజిరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ సుధాకర్ పాల్గొని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు సి. హెచ్. వెంకటయ్య, బి. స్వప్న, ఎం. రజిత, కె.రజిత, పి. రజనీత, డి. నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సంపాదను ఫామ్ హౌస్‌కు తరలిస్తున్న కేసీఆర్

టీపీసీసీ మాజీ అధ్యక్షుడు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

నవతెలంగాణ-మద్దూరు



తెలంగాణ రాష్ట్ర సంపాదను సీఎం కేసీఆర్ తన ఫామ్ హౌస్ కు తరలించుకుంటున్నాడని టి పి సి సి మాజీ అధ్యక్షుడు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు ఈ సందర్భంగా మద్దూరు మండలంలోని లద్నూర్, మద్దూరు, గాగిల్లాపూర్, రేబర్తి, వంగపల్లి ,గ్రామాలలో హాత్ సే హాత్ జోడయాత్ర కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేస్తే సీఎం కేసీఆర్ అప్పటి టిఆర్ఎస్ పార్టీని విలీనం చేస్తానని చెప్పి మాట తప్పడని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన నేను జనగామ నియోజకవర్గంలో ఏడు రిజర్వాయర్లు నిర్మించినట్లు ఆయన తెలిపారు లద్నూర్ రిజర్వాయర్ తాను మంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిందేనని గుర్తు చేశారు సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రం చేశాడని ఆయన తెలిపారు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఎస్సీ , బీసీ కార్పొరేషన్ రుణాలు ఒక్కటి కూడా ఇవ్వలేదని ఆయన తెలిపారు ప్రజలకు ఇచ్చిన హామీ ఏ ఒక్కటి కెసిఆర్ అమలు చేయడం లేదని ఆయన అన్నారు జనగామ ఎమ్మెల్యేగా ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి గెలిచినప్పటినుండి ప్రజా సమస్యలు పట్టించుకోకుండా భూకబ్జాలకే పరిమితమయ్యాడని ఆయన ఆరోపించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలపై అనేక భారాలు మోపుతున్నారని ఆయన అన్నారు రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చేట్కూరి కమలాకర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

వీడిన ములుగు మిస్టరీ కేసు

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

ఫిబ్రవరి 27న కొండపోచమ్మ సాగర్ లో తేలిన గుర్తు తెలియని వ్యక్తి శవం మిస్టరీని ఛేదించినట్లు సిపి. ఎన్. శ్వేతా తెలిపారు. శుక్రవారం సిపి ఆఫీసులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 27వ తేదీన ములుగు ఎస్సై రంగకృష్ణ తన సిబ్బందితో కలిసి కొండపోచమ్మ సాగర్ పరిసర ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేస్తుండగా, అనుమానాస్పద స్థితిలో ఒక వ్యక్తి డెడ్ బాడీని గుర్తించారని, వెంటనే శవాన్ని బయటకు తీసి, కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకొని వారికి సమాచారాన్ని అందించి, మృతుడు సంగారెడ్డి జిల్లా, కంది మండలం, ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన చాకలి మధు (27) గా గుర్తించారన్నారు. మృతుడి చెల్లెలు చాకలి మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును ప్రారంభించారని, దర్యాప్తులో మధు చెల్లెలు మౌనికను మూడు సంవత్సరాల క్రితం పటాన్ చెరువు మండలం రుద్రారం గ్రామానికి చెందిన చాకలి రాములు కు ఇచ్చి వివాహం జరిపించారని, కాగా వివాహ సమయంలో మౌనిక తల్లితండ్రులు తమకు ఉన్న ఎకరం భూమిలో నుండి మూడు గంటల భూమిని మౌనిక పేరుపై రిజిస్టర్ చేయించి ఇచ్చారు. అయితే మౌనిక అన్న మధు ఎలాంటి పని చేయకుండా జూలాయిగా తిరుగుతూ ఎకరం భూమిలోనుండి కొద్ది కొద్దిగా భూమిని అమ్ముతూ వచ్చాడు. ఈ క్రమంలో మౌనికకు ఇచ్చిన మూడు గంటల భూమితో కలిపి ఐదు గంటల భూమిని ఒక గుంట ఎనిమిది లక్షల చొప్పున ఇతరులకు అమ్మి ఆ డబ్బును జల్సాలకు ఖర్చు చేసాడు. అందులో నుండి తన చెల్లెలుకు 11 లక్షలు మాత్రమే ఇవ్వగా, కోపం పెంచుకున్న బావ రాములు బావమరిదిని చంపితే మిగిలిన 17 గుంటల అతని ఆస్తి మొత్తం తనకే దక్కుతుందని ఆలోచనతో, ములుగు మండలానికి చెందిన పసుల మల్లేష్, జూపల్లి శేఖర్, పటాన్ చెరువు కు చెందిన వడ్డె మహేష్, శ్రీకాకులం కు చెందిన భూర్ల ఈశ్వరరావు లతో కలిసి ఫిబ్రవరి 24వ తేదీన తక్కువ ధరకు భూమి ఉందని నమ్మించి మధును కొండపోచమ్మ ప్రాజెక్టు వద్దకు తీసుకువచ్చి రాత్రి 7:30 గంటల సమయంలో అతనికి వెంట తెచ్చుకున్న బ్రేక్ వైర్ తో ఉరివేసి చంపేసి, ఆ తరువాత ఎవరికీ తెలియకుండా ఉండడానికి, మధు శవాన్ని కారులో తీసుకొని కొండపోచమ్మ డ్యాం పైకి ఎక్కి మధు శవాన్ని అదే బ్రేక్ వైర్ తో గట్టిగా రాళ్ళతో కట్టి డ్యాంలో పడేసి ఎవరి ఇంటికి వారు వెళ్ళిపోయినట్లు తెలిపారు. గజ్వేల్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి సాంకేతిక పరిజ్ఞానాని ఉపయోగించి ఈ కేసును చేదించి ఇట్టి కేసులో పాల్గొన్న ఐదుగురు నిందితులలో ఈశ్వర రావు మినహా, మిగతా నలుగురిని అరెస్ట్ చేసి వారి నుండి రూ.ఒక లక్ష రూపాయలు, నాలుగు సెల్ ఫోన్లు, ఒక బ్రీజా కారు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని, వారిని జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు. పరారీలో ఉన్న నిందితున్ని త్వరలో అరెస్టు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్, గజ్వేల్ ఎసిపి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ ములుగు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు వ్యాసరచన ఉపన్యాసం డ్రాయింగ్ పోటీలను శుక్రవారం ములుగు మండలం వంటిమామిడి వీ పి జె ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగిందనీ సిద్దిపేట సి సి ఆర్ బి ఏ సి పి చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల నుండి 184 మంది విద్యార్థులు ఇందులో 128 మంది బాలికలు 56 మంది బాలురు పాల్గొన్నారు. ఉపన్యాసంలో భాగంగా బాలురకు ఇచ్చిన అంశం..... పురుషుడు స్త్రీలను రక్షించే వాడా లేదా హాని కలిగించే వాడా.- బాలికలకు ఇచ్చిన అంశం.... బాల బాలికలపై లైంగిక హింస నివారించడానికి ప్రస్తుతం ఉన్న చట్టాలు సరిపోతాయా.-వ్యాసరచన పోటీలలో భాగంగా బాలురకుసమాజంలో మహిళలు సగం ఉన్న అవకాశాలలో సమానత్వం పొందుతున్నారా-బాలికలకు స్త్రీల అభివృద్ధి పురుషుల పతనానికి కారణం కాదు.చిత్రలేఖనం పోటీలు కూడా నిర్వహించారు.ప్రతి పోటీలలో మొదటి బహుమతి 5000 వేలు,రెండవ బహుమతికి 3000 వేలు,అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.కాగా వ్యాసరచన పోటీలలో బాలికల విభాగంలో 20 మార్కులకు గాను 19,18 మార్కులు సాధించిన ములుగు ఉన్నత పాఠశాల చెందిన సిహెచ్.సుస్మిత,ఏ.అక్షయ లు కాగా బాలుర విభాగంలో ఎండి సమీ18 మార్కులు క్షీరసాగర్,ఎండి రహీం అహ్మద్ ఖాన్17 మార్కులు తునికి బొల్లారం ఉన్నత పాఠశాలల కు చెందినవారు విజేతలుగా నిలిచారు. డ్రాయింగ్ లో ములుగు ఉన్నత పాఠశాలకు చెందిన రోహిత్ 19 మార్కులు,తునికి బొల్లారం ఉన్నత పాఠశాల చెందిన జి శిరీష18మార్కులతో విజేతలుగా నిలిచారు. ఉపన్యాస పోటీలలో 40 మార్కులు నిర్వహించగా బాలికల విభాగంలో ములుగు ఉన్నత పాఠశాలకు చెందిన అక్షయ 36 మార్కులతో ప్రథమ స్థానంలో,26 మార్కులతో ఉన్నత పాఠశాల చెందిన కావ్య శ్రీ నిలిచారు.

నవ తెలంగాణ మిరు దొడ్డి : మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్సై శ్రీధర్ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సిద్దిపేట సిపి శ్వేత ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం కేంద్రం రైతు వేదిక భవనంలో అక్బర్ పేట- భూంపల్లి, మిరుదొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల, కస్తూరిబా బాలికల పాఠశాల, మోడల్ స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 180 మంది విద్యార్థులు వ్యాసరచన , చిత్రలేఖనం, ఉపన్యాసం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామన్నారు. జిల్లాస్థాయిలో విద్యార్థులకు నగదు ప్రథమ బహుమతి 5వేలు, ద్వితీయ బహుమతి 3వేలతో పాటు జ్ఞాపికను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భూంపల్లి ఎస్సై గంగరాజు, ఆర్ ఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది తిరుమల బాబు, సంతోష్, పరమేశ్వర్, రేణుక, వీణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బీమా సాహెబ్

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బీమా సాహెబ్ ను మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈనెల 1, 2 తేదీలలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో 3 రాష్ట్ర మహాసభలు జరిగాయి. ఈ మహాసభలలో మోత్కులపల్లి పెద్ద తండాకు చెందిన న్యాయవాది, జి బీమా సాహెబ్ ను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బీమా సాహెబ్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా గండిపల్లికి చెందిన బానోత్ వెంకటేష్ నాయక్ ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా బీమా సాహెబ్ మాట్లాడుతూ రానున్న కాలంలో గిరిజన సమస్యల పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణను చేస్తామన్నారు. గిరిజన యూనివర్సిటీ ,బయ్యారం ఉక్కు పరిశ్రమ,మైదాన ప్రాంతాల్లో ఐటీడీఏ ఏర్పాటు, గిరిజన బంధు, గిరిజన రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్లో చేర్చడం సమరశీల పోరాటాలు చేస్తామన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నా ప్రతినిధులకు,గిరిజనులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ పాలనలో సామాన్యులపై ఆర్థిక భారం

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

బిజెపి కేంద్రంలో అధికారంలోనికి వచ్చిన ఎనిమిది సంవత్సరాల కాలంలో గ్యాస్ ధరలు పెంచుతూ పోవడంతో సామాన్య ప్రజల పై ఆర్థిక భారం పడుతున్నదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి అనిల్ గౌడ్ శుక్రవారం విమర్శించారు. దేశ ప్రజలు బిజెపి నిరంకుశత్వ పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. నిత్యవసరాలపై పన్ను విధిస్తూ రోజురోజుకు ధరలను పెంచుతూన్నారని ఆరోపించారు. సామాన్యుల పొట్ట కొట్టి బడా బాబులను కాపాడుకుంటున్నారన్నారు.వచ్చే ఎన్నికలలో దేశ ప్రజలు బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలకు అడ్డుకట్ట వేసి ఇంటికి సాగ నంపుతారన్నారు.

మంత్రి హరీశ్ రావు పర్యటన సందర్భంగా ఉప సర్పంచ్ అరెస్ట్

నవతెలంగాణ - చిన్నకోడూరు

సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చెర్లంకిరెడ్డిపల్లి గ్రామంలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి శుక్రవారం రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు వస్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులు చెర్లంకిరెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచ్ రవీందర్ యాదవ్ ను శుక్రవారం వేకువజామున ముందస్తుగా అరెస్టు చేసి చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వచ్చిన క్రమంలో తన ప్రకటనలో ముందు, చివర మంత్రి హరీశ్ రావుకి ధన్యవాదములు, పాదాభివందనం తెలిపారు. కనీస ప్రోటోకాల్ పాటించకుండా గ్రామ ఉప సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహిస్తూ మరియు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా ఉన్న తనను మంత్రి హరీశ్ రావుకి గ్రామ సమస్యలు విన్నవించే అవకాశం లేకుండా ముందస్తు అరెస్టు చేయడం చాలా బాధాకరమన్నారు.

బిజినెస్

11 మంది మహిళా ఔత్సాహికవేత్తలకు మద్దతు

- 'లెవల్ అప్' ప్రోగ్రాం మద్దతు



హైదరాబాద్ : దేశంలోని ప్రముఖ కోవర్కింగ్ కమ్యూనిటీలలో ఒకటైన 91 స్ప్రింగ్ బోర్డ్, గూగుల్ ఫర్ స్టార్టప్స్ (జీఎఫ్ఎస్) భాగస్వామ్యంలో హైదరాబాద్ నుండి 11 మంది మహిళా పారిశ్రామికవేత్తలకు మద్దతును ఇస్తున్నట్లు ఇరు సంస్థలు తెలిపాయి. తమ 'లెవల్ అప్' ప్రోగ్రామ్ మొదటి గ్రూప్ కోసం వీరిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నాయి. ఇది దేశవ్యాప్త వర్చువల్ యాక్సిలరేటర్ ప్రోగ్రామని 91 స్ప్రింగ్ బోర్డ్ తెలిపింది. ఇది మహిళా పారిశ్రామికవేత్తలు తమ స్టార్టప్‌లకు నిధులు సమకూర్చ డానికి, వారు తమ వ్యాపారాలను పెంచుకోవడానికి వీలు కల్పిస్తుం దని పేర్కొంది. ఈ మహిళా పారిశ్రామికవేత్తలు ఆరోగ్య సంరక్షణ, విద్య, పర్యావరణం, సాఫ్ట్ వేర్, ఇంటర్నెట్, రవాణా, ఇతర పరిశ్రమల రంగాలలో టెక్ వ్యాపారాలను నడుపుతున్నారని 91 స్ప్రింగ్ బోర్డ్ సీఈఓ ఆనంద్ వేమూరి తెలిపారు.

ప్రయివేటు వినిమయంతో వృద్ధి

- యూనియన్ అసెట్ మేనేజ్‌మెంట్ అంచనా

హైదరాబాద్ : ప్రయివేటు వినిమయం, ప్రభుత్వ పెట్టుబడులు పెరగడం ద్వారా రాబోయే ఏళ్లలో భారత ఆర్థికాభివృద్ధి రేటు పెరగనుందని యూనియన్ ఎస్సెట్ మేనేజ్‌మెంట్ ఈక్విటీ కో-హెడ్స్ సంజయ్ బెంబాల్కర్, హార్దిక్ బోరాలు పేర్కొన్నారు. వచ్చే రెండు దశాబ్దాలు ఈ రెండే వృద్ధికి ప్రధాన ఇంధనంగా ఉండనున్నాయన్నారు. 55 శాతం పైగా జీడీపీ ప్రయివేటు వినియోగం ద్వారానే వస్తుందన్నారు. కార్లను సొంతం చేసుకోవడం, విద్యుత్ వినియోగం, ఇంటర్నెట్ వాడకం ద్వారా ప్రయివేటు, ప్రభుత్వ పెట్టుబడులు పెరగనున్నాయన్నారు.

ఫైబ్ ఏడో వార్షికోత్సవం

నవతెలంగాణ-హైదరాబాద్

భారతదేశంలో వినియోగదారులకు రుణాన్ని అందించే అతి పెద్ద యాప్ ఫైబ్ 7వ వార్షికోత్సవంలోకి ప్రవేశించి. వినియోగదారులకు కంపెనీ రూ.10,000 కోట్ల విలువైన 4 మిలియన్ల రుణాలను వితరణ చేసింది. ఈసందర్భంగా ఫైబ్ సహ- వ్యవస్థాపకుడు, సీఈఓ అక్షయ్ మెహ్రోత్రా మాట్లాడుతూ... యువ వర్కింగ్ ప్రొఫెషనల్స్ కు నగదు రుణాలు ఇచ్చే అంశంలో తాము తమ కస్టమర్-ఫస్ట్ ఫిలాసఫీకి కట్టుబడి ఉన్నందుకు ఫైబ్ లో తాము గర్విస్తున్నామన్నారు. వినియోగదారుని డేటాకు మెరుగైన సాంకేతికత, భద్రతను అందించేందుకు తాము చేస్తున్న నిరంతర ప్రయత్నాలు ఈ కొత్త యాప్ లాంచ్ ద్వారా మరింత మెరుగు పరచబడతాయన్నారు. ఈ కొత్త యాప్ విడుదల చేసిన ఫైబ సహ-వ్యవస్థాపకుడు, సీఎఫ్ఎ ఆశిష్ గోయల్ మాట్లాడుతూ... తమ వినియోగదారులకు ఆర్థిక సేవలను సులభంగా అందుబాటులోకి తీసుకు రావడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.

రూ.199 మహిళలకు విటమిన్ డి పరిక్షలు

- అపోలో డయాగ్నోస్టిక్స్ తో జతకట్టిన హార్లిక్స్ ఉమెన్స్ ప్లస్

నవతెలంగాణ-హైదరాబాద్

ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో విటమిన్ డి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించేందుకు హెచుఎల్ వారి హార్లిక్స్ ఉమెన్స్ ప్లస్ దేశ వ్యాప్తంగా అపోలో డయాగ్నోస్టిక్స్ తో భాగస్వా మ్యాన్ని కుదర్చుకుంది. ఈసందర్భంగా హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ న్యూట్రిషన్ విభాగం ఉపాధ్యక్షుడు కృష్ణన్ సుందరం మాట్లాడుతూ... భారతదేశంలో విటమిన్ డి లోపం చాలా సాధారణమైన విషయం కాగా, ఈ సమస్య గురించి అందరిలో అవగాహన చాలా తక్కువగా ఉందన్నారు. రూ.199లకే మహిళలు విటమిన్ డి లోపాన్ని పరీక్షించుకునేందుకు, వారి ఎముకల ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలనే దానిపై మరింత సమాచారాన్ని పొందేందుకు అనుమతిస్తుందన్నారు.

వేయి ఉద్యోగాల వరకు సృష్టించడమే యూపీఎస్ లక్ష్యం

నవతెలంగాణ-హైదరాబాద్

యూపీఎస్ భారతదేశంలో దాని సాంకేతిక కేంద్రాల నెట్వర్క్ ను విస్తరించడానికి 15-20 మిలియన్ల మధ్య వ్యూహాత్మక పెట్టుబడిని చేస్తోంది. ఈ కేంద్రాలు యూఎస్, యూరోప్ లో ఇన్-హౌస్ సాంకేతిక అభివృద్ధికి బాధ్యత ఉన్న యూపీఎస్ సాంకేతిక బృందాల ఉనికిని పూరిస్తాయి. యూపీఎస్ ఈ కేంద్రాల ద్వారా దేశీయ ఉద్యోగ సృష్టికి కట్టుబడి ఉంది. 2025 చివరికి కనీసం 1,000 ఉద్యోగుల వరకు తీసుకోడాన్ని లక్ష్యంగా చేసుకుంది. ఈసందర్భంగా యూపీ ఎస్ ఈవీపీ, చీఫ్ డిజిటల్, సాంకేతిక అధికారి బాల సుబ్రమణియన్ మాట్లాడుతూ.. యూపీఎస్ భారతదేశానికి కట్టుబడి ఉందన్నారు.

ఇండియా బుక్ఆఫ్ రికార్డ్స్‌కి నెక్సాన్ ఈవీ

నవతెలంగాణ-హైదరాబాద్

భారతదేశపు ప్రముఖ ఆటోమొబైల్ తయారీదారు, దేశంలో ఈవీ పరిణామానికి మార్గదర్శకుడైన టాటా మోటార్స్, అత్యంత విశ్వసనీయ, డ్రివెన్ ఈవీ - నెక్సాన్ ఈవీ ఒక ఈవీ వేగవంతమైన కాశ్మీర్ నుంచి కన్యాకుమారి డ్రైవ్ ను కవర్ చేయడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో విజయవంతంగా ప్రవే శించిందని గర్వంగా ప్రకటించింది. ఈసం దర్భంగా టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహి కల్స్ లిమిటెడ్, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ ఎండీ శైలేష్ చంద్ర మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా గొప్ప ఛార్జింగ్ మౌలిక సదుపాయాల లభ్యతకు ఈ విజయం నిదర్శనమన్నారు. దేశవ్యాప్తంగా టాటా పవర్ ఉనికిని మరింత బలోపేతం చేసిందని తెలిపారు. 75కేఎంఎస్ -100కేఎంఎస్ మధ్య క్రమ వ్యవధిలో ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్ ఉందని, ఇది భారతదేశ ఈవీ పర్యావరణ వ్యవస్థకు గొప్ప ఫీట్ అన్నారు.

దక్షిణాదిలో విస్తరించిన లుపిన్ డయాగ్నోస్టిక్స్

నవతెలంగాణ-హైదరాబాద్

అంతర్జాతీయంగా ఫార్మా రంగంలో అగ్రగామి సంస్థ లుపిన్ లిమిటెడ్ (లుపిన్) దక్షిణాది విస్తరణలో భాగంగా తమ నూతన ప్రాంతీయ రెఫరెన్స్ లేబరేటరీని హైదరాబాద్ లో ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ఈ రీజనల్ రెఫరెన్స్ లేబరేటరీ, లుపిన్ డయాగ్నోస్టిక్స్ ప్రస్తుత నెట్వర్క్ దేశవ్యాప్తంగా 380కు పైగా లుపి మిత్రా (లుపిన్ ఫ్రాంచైజీ కలెక్షన్ కేంద్రాలు), 23 లేబరేటరీలకు జోడించడం జరుగుతుంది. నివారణ ఆరోగ్య సంరక్షణ ప్రతి ఒక్కరికీ చేరువ చేయడంతో పాటుగా అందుబాటు ధరలలో ఉంచడానికి లుపిన్ డయాగ్నోస్టిక్స్ కట్టుబడింది. ఈ లేబరేటరీ ప్రారంభంతో, లుపిన్ డయాగ్నోస్టిక్స్ అత్యధిక నాణ్యత కలిగిన, ఆధారపడతగిన డయాగ్నోస్టిక్ సేవలను హైదరాబాద్ పాటుగా చుట్టుపక్కల నగరాల వినియోగదారులకు అందించనుంది. "దేశవ్యాప్తంగా వ్యక్తులతో పాటుగా కుటుంబాలకు సైతం అందుబాటు. ధరలలో ఆరోగ్య సంరక్షణ సేవలను అందించాలనే మా లక్ష్యాన్ని కొనసాగిస్తుండటం పట్ల సంతోషంగా ఉన్నాము". అని లుపిన్ డయాగ్నోస్టిక్స్ సీఈఓ రవీంద్రకుమార్ అన్నారు.

అమేజాన్ సూపర్ వేల్యూ డేస్‌తో హెూలీ సంబరాలు

నవతెలంగాణ-హైదరాబాద్

తమ పరిపూర్ణమైన హెూలీ పార్టీని నెరవేర్చడానికి అమేజాన్ ఫ్రెష్ పై సూపర్ వేల్యూ డేస్ సమయంలో కస్టమర్స్ తమ షాపింగ్ అవసరాలకు 45% వరకు డిస్కౌంట్ పొందవచ్చు. నిత్యావసరాలు, ఇంకా ఎన్నో వాటి పై ఆఫర్స్ తో కస్టమర్స్ 1 నుండి 7 మార్చి వరకు షాపింగ్ అందుబాటులో ఉంటుంది. తమ మొదటి అమేజాన్ ఫ్రెష్ ఆర్డర్ పై ప్రైమ్ కస్టమర్స్ రూ 250 వరకు, రెగ్యులర్ అమేజాన్ కస్టమర్స్ రూ. 200 వరకు క్యాష్ బ్యాక్ ను పొందవచ్చు. ఐసీఐసీఐ క్రెడిట్ - డెబిట్ కార్డ్ కనీస కొనుగోలుకు రూ 2,500 , డిస్కౌంట్స్ రూ 300 వరకు 4 నుండి 7 మార్చి 2023 వరకు తక్షణ డిస్కౌంట్ పొందవచ్చు.

పారిశ్రామిక వాడలో అందని వైద్యం

ఈఎస్ఐ దవాఖానా జాడేదీ..

- 60 వేల మంది కార్మికులు.. 400 పైగా పరిశ్రమలు
- బొల్లారంలో స్థల సేకరణ.. భవన నిర్మాణం పట్ల అశ్రద్ధ
- డిస్పెన్సరీల్లో వైద్య పరీక్షల్లేవ్..మందుగోలి కరువు
- 100 పడకల ఆస్పత్రి నిర్మించాలని సీఐటీయూ పోరాటాలు



నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ మెడికల్ హబ్‌గా మారుతుంది. అత్యాధునిక ఆస్పత్రులు, వైద్య కళాశాలలు విస్తరిస్తున్నాయి.. అయితే, పారిశ్రామిక వాడల్లో కార్మికులకు ఉచిత వైద్యం అందని ద్రాక్షలా మారింది. ఇక్కడ వేలాది మంది కార్మికులు, కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు. జబ్బు చేస్తే మెరుగైన వైద్యం అందే పరిస్థితి లేదు. డిస్పెన్సరీల్లో మందుగోలి సైతం దొరకదని ఆవేదన చెందుతున్నారు. అత్యాధునిక సౌకర్యాలతో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

సంగారెడ్డి జిల్లాలో పటాన్‌చెరు, ఐడీఏ బొల్లారం, బొంతపల్లి, గడ్డపోతారం, ఖాజీపల్లి పారిశ్రామిక వాడలుగా విస్తరించాయి. ఈ ప్రాంతంలో సుమారు 400కి పైగా వివిధ రకాల పరిశ్రమలు ఉన్నాయి. వీటిల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన 60 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. మహారాష్ట్ర, బీహార్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, బెంగాల్, కర్నాటక, తమిళనాడు, ఏపీతో పాటు తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వలసొచ్చిన కార్మికులున్నారు. ఈ ప్రాంతంలో ఈఎస్ఐ ఆస్పత్రి లేకపోవడంతో కార్మికులకు అత్యవసర సమయాల్లో వైద్యం అందడం లేదు. పరిశ్రమల్లో నిత్యం పొల్యూషన్ మధ్య పనిచేయడం, కుటుంబాలు ఆ ప్రాంతంలోనే నివసించడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారు. కెమికల్, ఫార్మా, ఇతర పరిశ్రమల్లో ప్రమాదాలు తరచూ జరగడంతో కార్మికులు గాయాలపాలవుతున్నారు. సరైన సమయానికి వైద్యమందక జనవరి మాసంలో జరిగిన ప్రమాదాల్లోనే ఆరుగురు కార్మికులు చనిపోయారు. ఇటీవల కాలంలో గడ్డపోతారం, బొల్లారం, బొంతపల్లి, పటాన్‌చెరు, ఖాజీపల్లిలో వివిధ పరిశ్రమల్లో 58 అగ్ని ప్రమాదాలు జరిగాయి. వీటిల్లో 45 మంది కార్మికులు చనిపోయారు. 161 మంది గాయపడ్డారు. అత్యవసర వైద్యమందకపోవడం వల్ల కొందరు చనిపోయారు. స్థానికంగా ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలని కార్మికులు కోరుతున్నారు. వంద పడకల ఆస్పత్రి నిర్మించాలని సీఐటీయూ అనేక పోరాటాలు చేసింది.

100 పడకల ఆస్పత్రి అవసరం

పారిశ్రామిక వాడలో 60 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరి కుటుంబ సభ్యులతో కలిసి లక్షకు పైగా కార్మిక జనాభా ఉంది. కార్మికుల కోసం బొల్లారంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం చేయాలని స్థలం సేకరించారు. మూడేండ్లు కావస్తున్నా ఆస్పత్రి నిర్మించలేదు.

కనీసం పునాది కూడా తవ్వలేదు. స్థానికంగా మెరుగైన వైద్యం అందించేందుకు బొల్లారంలో వంద పడకల ఆస్పత్రి నిర్మించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. సిటీస్కానింగ్, ఎంఆర్ఐ, ఇతర వైద్య పరీక్షలు, ఆపరేషన్లు, అత్యవసర వైద్యం, 24 గంటలు డాక్టర్లు, సిబ్బంది, అంబులెన్స్, అవసరమైన మందుల సౌకర్యం అందుబాటులో ఉంచి మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్నారు.

వంద పడకల ఆస్పత్రి నిర్మించాలి



పారిశ్రామిక వాడల్లో ఉన్న కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాల కోసం బొల్లారంలో అత్యాధునిక సదుపాయాలతో వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలి. ఆస్పత్రి కోసం గతంలోనే స్థలం సేకరించారు. నిర్మాణం గురించి పట్టించుకోవడంలేదు. ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుకు అనేకసార్లు లేఖలు రాశాం. విన్నతిపత్రాలిచ్చాం. పారిశ్రామిక ప్రాంతంలో రోడ్లు అధ్వానంగా ఉండటం వల్ల అత్యవసర వైద్యం కోసం దూరం వెళ్లాల్సి వస్తే ఇబ్బందులు కల్గుతున్నాయి.

- కె.రాజయ్య- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు

ఈఎస్ఐ ఆస్పత్రి లేక అవస్థలు



ఈఎస్ఐ ఆస్పత్రి లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నాం. అనారోగ్యం పాలైతే డిస్పెన్సరీకి వెళ్తే గోలీలిచ్చి పంపుతున్నారు. బాచుపల్లికి వెళ్లి రావాలంటే ఇబ్బందిగా ఉంది. బొల్లారంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించి వైద్యం అందుబాటులోకి తేవాలి.

- కార్మికుడు ఉమేష్- బొల్లారం

మొక్కుబడి డిస్పెన్సరీలు

కార్మికులకు వైద్యం అందించేందుకు ఈఎస్ఐ డిస్పెన్సరీలు పెట్టారు. బొంతపల్లిలో శిథిలావస్థలో ఉన్న అద్దె ఇంట్లో డిస్పెన్సరీ నడుస్తోంది. ఎప్పుడు కూలుద్దో అన్న టెన్షన్‌లో వైద్య సిబ్బంది ఉంటున్నారు. మరో డిస్పెన్సరీ రంగారెడ్డి జిల్లా బాచుపల్లిలో ఉంది. అక్కడికి సంగారెడ్డి జిల్లాలోని బొల్లారం, ఇతర కార్మికులు వెళ్లి వైద్యం చేయించుకోవాలంటే ఇబ్బందిగా ఉందంటున్నారు. బాచుపల్లిలో ఉన్న డిస్పెన్సరీని బొల్లారానికి మార్చాలని కార్మికులు, సీఐటీయూ ఎప్పటి నుంచో పోరాడుతున్నాయి. అత్యవసర పరిస్థితిలో సనత్‌నగర్‌లో ఉన్న ఆస్పత్రికి వెళ్లితే ఇన్‌పేషెంట్లకు మాత్రమే వైద్యం అందుతోంది.

ఇంటర్ విద్యార్థుల కోసం టెలీ మానస్

- పరీక్షల పట్ల ఒత్తిడి ఉంటే ఫోన్ చేయండి
- టోల్‌ఫ్రీ నెంబర్ 14416
- 24 గంటలూ అందుబాటులో : నవీన్ మిట్టల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఇంటర్ విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయాన్ని, ఒత్తిడిని పోగొట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులను నియమించింది. 24 గంటలూ విద్యార్థులకు టెలీ మెంటల్ హెల్త్ అసిస్టెన్స్ అండ్ నెట్‌వర్కింగ్ అక్రాస్ ద స్టేట్స్ (టెలీ మానస్)ను ఇంటర్ బోర్డు అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలి కాలంలో ఇంటర్ విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న విషయం తెలిసిందే.

ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ వార్షిక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలతోపాటు ఫలితాలు వెల్లడించేంత వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులెవరైనా పరీక్షల పట్ల భయం, ఒత్తిడి లేదంటే ఇంటర్ విద్యకు సంబంధించిన ఇతర ఏదైనా సమస్యలుంటే సైకాలజిస్టులు, సైకియాట్రిస్ట్‌ల దృష్టికి తీసుకొస్తే కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. ఇది ఉచితంగా అందించే సేవలని స్పష్టం చేశారు. టెలీ మానస్ టోల్‌ఫ్రీనెంబర్ 14416కు ఫోన్ చేయాలని కోరారు. టెలీ మానస్ సేవలు కౌన్సిలింగ్, సైకో సోషల్ సపోర్టు అందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ఉచితంగా సైకియాట్రిక్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

ఇంటర్ విద్యార్థుల కోసం 'టెలీ మానస్'

- పరీక్షల పట్ల ఒత్తిడి ఉంటే ఫోన్ చేయండి
- టోల్‌ఫ్రీ నెంబర్ 14416
- 24 గంటలూ అందుబాటులో : నవీన్ మిట్టల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఇంటర్ విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయాన్ని, ఒత్తిడిని పోగొట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులను నియమించింది. 24 గంటలూ విద్యార్థులకు టెలీ మెంటల్ హెల్త్ అసిస్టెన్స్ అండ్ నెట్‌వర్కింగ్ అక్రాస్ ద స్టేట్స్ (టెలీ మానస్)ను ఇంటర్ బోర్డు అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలి కాలంలో ఇంటర్ విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ వార్షిక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలతోపాటు ఫలితాలు వెల్లడించేంత వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులెవరైనా పరీక్షల పట్ల భయం, ఒత్తిడి లేదంటే ఇంటర్ విద్యకు సంబంధించిన ఇతర ఏదైనా సమస్యలుంటే సైకాలజిస్టులు, సైకియాట్రిస్ట్‌ల దృష్టికి తీసుకొస్తే కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. ఇది ఉచితంగా అందించే సేవలని స్పష్టం చేశారు. టెలీ మానస్ టోల్‌ఫ్రీనెంబర్ 14416కు ఫోన్ చేయాలని కోరారు. టెలీ మానస్ సేవలు కౌన్సిలింగ్, సైకో సోషల్ సపోర్టు అందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ఉచితంగా సైకియాట్రిక్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

ఇంటర్ పరీక్షలను విజయవంతంగా నిర్వహిద్దాం : మంత్రి సబిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఈనెల 15 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షలను విజయవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపట్టిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మంత్రిని హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం (టీఎస్‌జీసీసీఎల్ఏ-475) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి రమణారెడ్డి, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ కలిశారు. గతనెలలో ప్రారంభమై ఈనెల రెండో తేదీ వరకు ఇంటర్ బోర్డు నిర్వహించిన జనరల్, ఒకేషనల్ కోర్సుల ప్రాక్టికల్ పరీక్షలు విజయవంతంగా ముగిశాయని తెలిపారు. ఈ నేపథ్యంలో తమ సంఘం నుంచి మంత్రిని కలిసి ధన్యవాదాలు ప్రకటించారు. ఈనెల 15 నుంచి జరిగే ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం తరఫున అధ్యాపకులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని సబితా ఇంద్రారెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణకు సంబంధించిన అన్ని విషయాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రకటించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమావేశాలు

- ప్రజాసంఘాల నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10,11 తేదీల్లో మండల కేంద్రాల్లో, 14,15 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో ప్రదర్శనలు, సభలు, సమావేశాలు నిర్వహించాలని ప్రజాసంఘాలు నిర్ణయించాయి. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేశ్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, ఏఐఏడబ్ల్యూయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొప్పని పద్మ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేశ్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణజ్యోతి, ఉపాధ్యక్షులు ఆశాలత మాట్లాడారు. ఆ సభలు, సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు.

పగటి కలగానే మిగులుతుంది..

బీజేపీకి కేరళలో చోటు లేదు : సీపీఐ(ఎం), కాంగ్రెస్

- ఇక్కడి ప్రజలు రాజకీయంగా చైతన్యవంతులు : ఐయుఎంఎల్

న్యూఢిల్లీ : మూడు ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ప్రధాని మోడీ చేసిన ప్రసంగం రాజకీయంగా తీవ్ర కలకలం రేపింది. న్యూఢిల్లీలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో మాట్లాడుతూ, కేరళలో బీజేపీ కూటమి అధికారంలోకి రావటం తన కలగా ప్రధాని చెప్పుకొచ్చారు. అయితే కేరళకు సంబంధించి ఆయన కల..కలగానే మిగిలిపోతుం దని సీపీఐ(ఎం), కాంగ్రెస్, ఐయుఎంఎల్ పార్టీలు స్పందించాయి. ఎన్డీయే అధికార రాష్ట్రాల జాబితాలో కేరళ చేరదని, క్షేత్రస్థాయిలో అలాంటి అవకాశమే లేదని శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఆ పార్టీల నాయకులు వ్యాఖ్యానించారు. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో ఎం.ఎ.బేబి మాట్లాడు తూ, "ప్రధాని మోడీదంతా పగటి కల. కాషాయ పార్టీకి ఒక్క విషయం ఇక్కడ గుర్తుచేయాలి. కేరళలో ఆ పార్టీకి ఉన్న ఒకే ఒక్క స్థానం 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పోయింది. ఆ స్థానాన్ని లెఫ్ట్ ఫ్రంట్ కైవసం చేసుకుంది. కేరళలో బీజేపీ పరిస్థితి అత్యంత దయ నీయంగా ఉంది. దీనినిబట్టే ప్రధాని మోడీ కల.. నెరవేరే అవకాశమే కేరళలో లేదు" అని వివరించారు. కేరళ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.డి.సతీశన్ మాట్లాడుతూ, "కేరళలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదు. ఎందుకంటే ఫాసిస్టు, ఫ్యూడల్ భావజాలానికి ఇక్కడి ప్రజలు మొదట్నుంచీ వ్యతిరేకం. బీజేపీ రాజకయాలకు ఇక్కడ స్థానమే లేదు. మతతత్వ శక్తులకు కేరళ ప్రజలు చోటివ్వరు. బీజేపీని అడ్డుకునేందుకు కాంగ్రెస్, యుడీఎఫ్ ఎప్పుడూ ముందుంటుంది" అని అన్నారు. కాంగ్రెస్ మిత్ర పక్షం 'ఐయుఎంఎల్' కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. "క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిపై ప్రధాని మోడీకి అవగాహన లేదు. మతతత్వ శక్తులు ఎన్నోమార్లు ఇక్కడ రాజకీయంగా గెలవడానికి ప్రయత్నించాయి. కానీ ఎన్నడూ అది సాధ్యపడలేదు. ఎందుకంటే ఇక్కడి ప్రజలు రాజకీయంగా చైతన్య వంతులు" అని ఐయుఎంఎల్ నాయకుడు ఎం.కె. మునీర్ అన్నారు. త్రిపుర, మేఘా లయ, నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోడీ చేసిన ప్రసంగం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించు కుంది. మైనార్టీల మద్దతుతో మూడు రాష్ట్రాల్లో బీజేపీ తన స్థానాన్ని ఎలాగైతే బలపర్చుకుందో, అలాగే కేరళలోనూ జరుగుతుందన్నారు.

అగ్రి ఎక్స్‌ఫో రైతులకు ఎంతో మేలు

- ప్రారంభోత్సవంలో మంత్రి నిరంజన్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అగ్రి ఎక్స్‌పో నిర్వహించడం ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో మూడు రోజులపాటు జరగనున్న అగ్రి ఎక్స్‌పో మంత్రి ప్రారంభించారు. దేశ నలుమూలలకు చెందిన 150కి పైగా ఎగ్జిబిటర్లు, 30 వేల మంది సందర్శకులు హాజరవుతారని తెలిపారు. అగ్రి స్టార్టప్స్ కోసం ప్రత్యేక విభాగమైన స్పార్క్‌బీ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసీఏఆర్), రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీల క్లస్టర్ జ్ఞాన కేంద్రం, గణనీయ సంఖ్యలో పాల్గొన్న పలు ప్రధాన పరిశ్రమలకు సంబంధించిన ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఇంత భారీస్థాయిలో అగ్రి ఎక్స్‌పో జరగడం ఇదే మొదటిసారి అన్నారు. వ్యవసాయంలో వివిధ రకాల యంత్రాలు, వినూత్న ఆవిష్కరణలను ఇక్కడ ప్రదర్శిస్తున్నారని చెప్పారు. ఈ ప్రదర్శన వినూత్న ఆవిష్కర్తలకు మాత్రమే కాకుండా రైతులకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. కిసాన్ ఫోరమ్ కన్వీనర్ నిరంజన్ దేశ్‌పాండే, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖలకు సంబంధించిన పలు వురు అతిథులు హాజరయ్యారు.

అద్దంలా ఆర్ అండ్ బీ రోడ్లు : మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ - హైదరాబాద్

రాష్ట్రంలో ఆర్ అండ్ బీ రోడ్లు అద్దంలా తయారవుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఎర్రమంజిల్ లోని ఆర్.అండ్.బీ ప్రధాన కార్యాలయంలో ఆర్ అండ్ బీ సెక్రటరీ శ్రీనివాస్ రాజు, స్పెషల్ సెక్రెటరీ విజయేంద్ర బోయి, ఈఎన్‌సీ రవీందర్ రావు, ఇతర అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 1170 పీరియాడికల్ రెన్యువల్ రోడ్ల మరమ్మతుల పనుల కోసం రూ . 2875 కోట్లు ముఖ్యమంత్రి మంజూరు చేశారని చెప్పారు. అందులో సుమారు రూ.570 కోట్లతో 232 పనులు ఇప్పటికే పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 ఏజెన్సీలు పనులు చేపట్టాయని, ప్రతీ ఏజెన్సీ వారానికి కనీసం ఒక పని పూర్తి చేయాలని ఆదేశించారు. కావున పురోగతిలో ఉన్న మిగతా 938 పనులను వారానికి 60 చొప్పున నెలలో 240 పనులు పూర్తి చేసేలా టార్గెట్ పెట్టుకొని పని చేయాలని మంత్రి అధికారులను అదేశించారు. ప్రణాళిక ప్రకారం మూడున్నర నుంచి నాలుగు నెలల్లోపు అంటే జూన్ నాటికి అన్ని పనులు పూర్తి కావాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతీవారం తానే స్వయంగా రోడ్ల వర్క్ ప్రోగ్రెస్ పరిశీలిస్తానని మంత్రి అధికారులతో అన్నారు.

హైదరాబాద్‌లో యూనిస్కాలర్స్ కార్యాలయం

- ప్రారంభించిన టీఎస్ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఎండ్ టూ ఎండ్ సేవలను అందించడానికి వీలుగా హైదరాబాద్‌లో యూనిస్కాలర్స్ కార్యాలయాన్ని ఓపెన్ చేసింది. శుక్రవారం రాజ్‌భవన్ రోడ్డులో ఈ కార్యాలయాన్ని ఐఆర్ఎస్‌ఈ డైరెక్టర్ డాక్టర్ సతీశ్‌కుమార్‌తో కలిసి టీఎస్ఆర్టీసీ చైర్మెన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాల్లో విద్యనభ్యసించే వారికి మెరుగైన సేవలను అందించాలని ఆకాంక్షించారు. యూనిస్కాలర్స్ వ్యవస్థాపకులు అమిత్‌సింగ్ మాట్లాడుతూ...ముంబై, ఢిల్లీ, బెంగుళూరు, చెన్నైలలో తర్వాత హైదరాబాద్‌లో కార్యాలయం ప్రారంభించడం సంతోషకరంగా ఉందని చెప్పారు. విదేశీ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనే విద్యార్థుల సంఖ్య హైదరాబాద్‌లో 135 శాతం పెరిగిందని తెలిపారు. రాబోయే కాలంలో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నామన్నారు. స్టడీలోన్స్, ఆయా విశ్వవిద్యాలయాల్లో కోర్సుల బోధనను పోల్చడం, కెరీర్, కోర్సు మ్యాపింగ్, ఎస్ఓపీ, ప్రాపర్టీ గైడ్‌లైన్స్, తదితర అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చేందుకు తమ సంస్థలో వంద మందికిపైగా కౌన్సిలర్లు ఉన్నారని వివరించారు.

2003 డియస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలి : టీఎస్‌యూటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

2003 డిసెంబర్ 22కు ముందు నోటిఫికేన్ ఇచ్చి 2004 జనవరి ఒకటి తర్వాత నియామకాలు జరిగిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాతపెన్షన్ వర్తింపజేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను రాష్ట్రంలోనూ అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు టీఎస్ యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఉమ్మడి రాష్ట్రంలో 2003 డియస్సీ నోటిఫికేషన్ 2003 నవంబర్‌లో ఇచ్చారని తెలిపారు. 2004 జులై నాటికి ఫలితాలు వెలువడ్డాయనీ, నియామక ఉత్తర్వులు మాత్రం 2005లో ఇచ్చారని చెప్పారు. అలాంటి ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్రంలో ఆరు వేల మంది, ఇతర శాఖల్లో మరో ఆరు వేల మంది ఉంటారు. వీరందరికీ పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.